నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం 24 ఫిబ్రవరి 2023

ఉద్యోగమే లక్ష్యంగా చదువుకోవాలి



నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

ఉచిత పోలీస్ శిక్షణ పొందుతున్న అభ్యర్థులందరూ ఉద్యోగమే లక్ష్యంగా చదువుకోవాలని అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్ అన్నారు. గురువారం సీపీ శ్వేత ఆదేశాల మేరకు సిద్దిపేట పట్టణంలోని టీజేఆర్ భవన్‌లో ఉచిత పోలీస్ శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించి, అభ్యర్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, కోచింగ్ ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఆయన మాట్లాడుతూ అభ్యర్థులందరూ ఉద్యోగ సాధనలో చివరి మెట్టులో ఉన్నారని తెలిపారు. శిక్షణ కాలంలో సోషల్ మీడియా, వాట్సప్, ఫేస్బుక్, సెల్ఫోన్లకు దూరంగా ఉండి ఉద్యోగమే లక్ష్యంగా చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ ఫణిందర్, ఆర్ఎస్ఐ తిరుపతి, భాగ్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అక్కెనపల్లి మోడల్ స్కూల్‌ను సందర్శించిన ట్రైనీ కలెక్టర్




నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం అక్కెనపల్లి మోడల్ స్కూల్‌ను ట్రైనీ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ గురువారం సందర్శించారు. ఇంటర్, పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ నిరంతరం లక్ష్య సాధన దిశగా ప్రయత్నం చేస్తూ ఇష్టపడి చదువుకోవాలని కోరారు. చిన్నవయసులోనే కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదిగి సమాజానికి దోహదపడాలన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు శిక్షణ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్ గౌడ్, ఉపాధ్యాయులు దీపమాల, ఆంజనేయులు, భాగ్యరేఖ,సైదిరెడ్డి, అంజయ్య, జ్యోతి,స్వాతి, దేవీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీల చూపు అసెంబ్లీ వైపు

- రెండు పర్యాయాలు పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం
- ఈసారి పార్లమెంట్‌కునో.. ఎమ్మెల్యేకు ఎస్
- జహీరాబాద్, మెదక్ ఎంపీలిద్దరిదీ అదే దారి
- దుబ్బాకపై 'కొత్త'.. బాన్సువాడపై బీబీపాటిల్ కన్ను
- అసెంబ్లీ బరిలో దిగేందుకు గ్రౌండ్‌వర్క్
- ఇప్పటికే అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తృత పర్యటనలు
- అధినేత అనుమతిస్తారా? లేదా?.. చూడాలి



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎంపీలిద్దరూ అసెంబ్లీ వైపు దృష్టి మళ్లించారు. రెండు పర్యాయాలు పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించిన ఎంపీలు వచ్చే ఎన్నికల్లో మాత్రం ఢిల్లీకి వెళ్లబోమంటున్నారు. అసెంబ్లీ బరిలోనే దిగుతామంటూ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ సభ్యులు బీబీపాటిల్, కొత్త ప్రభాకర్‌రెడ్డి ఇద్దరూ ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఆసక్తి చూపుతున్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పర్యటనల్ని తగ్గించి పోటీ చేయాలని భావిస్తున్న అసెంబ్లీ నియోజక వర్గాలపై కేంద్రీకరించారు. ఆర్థిక, అంగబలమున్న ఇద్దరు నేతలు తెలంగాణ అసెంబ్లీలో అధ్యక్షా..! అని తీరాలనే తలంపుతో పావులు కదుపుతున్నారు. కోరుకున్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో టికెట్ వస్తుందా రాదా అన్న నిమిత్తం లేకుండా తమ పని తాము చేసుకుపోతామన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో రెండు పార్లమెంట్ నియోజకవర్గాలున్నాయి. మెదక్ పార్లమెంట్ స్థానం పరిధిలో సంగారెడ్డి, పటాన్‌చెరు, నర్సాపూర్, గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, మెదక్ అసెంబ్లీ నియోజవర్గాలున్నాయి. వీటిల్లో సంగారెడ్డి మినహా ఆరు చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా ఉన్నారు. సీఎం కేసీఆర్‌తో మంత్రి హరీశ్‌రావు కూడా మెదక్ పార్లమెంట్ పరిధిలోనే ఎమ్మెల్యేగా ఉన్నారు. తెలంగాణ ఉద్యమ ప్రస్తానం కూడా బలంగా ఉండడంతో రెండు పర్యాయాలు కొత్త ప్రభాకర్‌రెడ్డి బీఆర్ఎస్ నుంచి గెలుపొందారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డిపై 3,61,286 ఓట్ల మెజార్టీతో గెలిచారు. 2019 ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థి గాలి వినోద్‌పై 3,16,427 ఓట్ల మెజార్టీతో గెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్, ఆందోల్, జహీరాబాద్ శాసన సభా నియోజవర్గాలతో పాటు నిజామాబాద్ జిల్లాలోని జుక్కల్, బాన్సువాడ, కామారెడ్డి, ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఇక్కడ కూడా బీబీ పాటిల్ బీఆర్ఎస్ నుంచి రెండు సార్లు ఎంపీగా గెలిచారు. 2014 ఎన్నికల్లో 144631 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్‌షెట్కార్‌పై గెలుపొందారు. 2019 ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్‌పై 6229 ఓట్ల స్వల్ప మెజార్టీతోనే గెలుపొందారు. బీబీపాటిల్, కొత్త ప్రభాకర్‌రెడ్డి ఇద్దరు ఎంపీలు కూడా సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు డైరెక్షన్‌లో పనిచేస్తూ రెండు పర్యాయాలుగా ఎంపీలుగా కొనసాగుతున్నారు. వచ్చే ఎన్నికల్లో మాత్రం ఎంపీలుగా కాకుండా సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులతో పాటు అసెంబ్లీకి వెళ్లి అధ్యక్షా..! అనాలనే తహతహతో ఉన్నారు.

బాన్సువాడ లేదా మరోటి...పోటీ అసెంబ్లీకే

జహీరాబాద్ ఎంపీగా కొనసాగుతున్న బీబీ పాటిల్ వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ బరిలో దిగాలని బావిస్తున్నారు. అసెంబ్లీకి పోటీ చేయాల్సి వస్తే బాన్సువాడనే కోరే అవకాశముందంటున్నారు. బాన్సువాడ ఎమ్మెల్యేగా గంప గోవర్ధన్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన కొంత కాలంగా యాక్టీవ్ రోల్‌లో లేరనే చర్చ ఉంది. అక్కడి నుంచి బీబీ పాటిల్ బరిలో దిగితే గెలిచే అవకాశాలెక్కువగా ఉంటాయని పాటిల్ అంచనా వేస్తున్నట్లు చెబుతున్నారు. ఆర్థిక పరిపుష్టి కల్గిన ఎంపీని అసెంబ్లీ బరిలోకి దించడం ద్వారా నిజామాబాద్ జిల్లాలో కూడా ఇతర అసెంబ్లీ నియోకవర్గాలపై ప్రభావం చూపుతుందనే చర్చ వినిపిస్తుంది. ఎంపీ ఇప్పటికే బాన్సువాడపై కర్చీఫ్ వేశారు. అది ఏ మేరకు అనుకూలిస్తుందో చూడాలి. బాన్సువాడ కుదరని పక్షంలో కర్ణాటక, మహారాష్ట్రల్లో ఏదో ఒక నియోజవర్గం నుంచి అసెంబ్లీ బరిలో దిగే అవకాశం ముందనే ప్రచారం కూడా ఉంది. ఆ రెండు రాష్ట్రాల్లో లింగాయత్ సామాజిక వర్గాన్ని ఆకర్షించేందుకు బీబీ పాటిల్‌ను పోటీ చేయించవచ్చనే చర్చ కూడా ఉంది. మొత్తం మీద బీబీ పాటిల్ పార్లమెంట్‌కు కాకుండా అసెంబ్లీ బరిలోనే దిగే అవకాశాలే ఎక్కువ అని ఆయన అనుచరులు చెబుతున్నారు.

దుబ్బాక టికెట్ పక్కాఅనే ప్రచారం

ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి దుబ్బాక టికెట్ కన్ఫం అయినట్లుగా ప్రచారం సాగుతోంది. సీఎంతో పాటు హరీశ్‌రావుతో సన్నిహితంగా ఉండే ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి గత ఉప ఎన్నికల్లోనే దుబ్బాక టికెట్ ఆశించారు. రామలింగారెడ్డి కుటుంబానికి ఇవ్వాల్సి రావడంతో కాదనలేకపోయారు. దుబ్బాకలో బీఆర్ఎస్ ఓటమి పార్టీకి తీరని నష్టం జరిగిందనే చర్చ ఉంది. అందుకే బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావును ఓడించేందుకు గట్టి అభ్యర్థిని బరిలో దించే అవకాశముంది. ఆర్థిక బలమున్న ఎంపీ దుబ్బాకలో పాగా వేసేందుకు ఆర్నెళ్లుగా విస్తృతంగా పర్యటిస్తున్నారు. వెనుకబడిన దుబ్బాక అభివృద్ధి పనులన్నీ చక్కబెడుతున్నారు. అధికారిక కార్యక్రమాలన్నీ ఎంపీ ప్రొటోకాల్‌తో తానే చూసుకుంటున్నారు. పార్టీ పరంగా కూడా క్యాడర్‌ను సిద్ధం చేసుకుంటున్నారు. దుబ్బాకలో బీఆర్ఎస్ గెలవడమనేది అధిష్టానికి సమస్యగా మారినందున ఈ సారి గట్టి అభ్యర్థిని వెతుకుతున్నందున దాదాపు కొత్తకే అవకాశం దక్కొచ్చనే ప్రచారం సాగుతోంది. దుబ్బాకలో గట్టి అభ్యర్థిని నిలపకపోతే బీఆర్ఎస్ గెలుపుకోసం హరీశ్‌రావు ఒక్కరే సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక మూడు నియోజకవర్గాల్లో అంతా తానై ఎన్నికల్ని నడపడం కష్టం కానుంది. అందుకే దుబ్బాకలో ప్రభాకర్‌రెడ్డికి ఛాన్స్ ఇస్తే హరీశ్‌రావుకు కాస్త పని తగ్గుతుందనే చర్చ ఉంది.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులెవరనే చర్చ

ఇద్దరు ఎంపీలు కూడా అసెంబ్లీకి పోటీ చేస్తే బీఆర్ఎస్ నుంచి ఎంపీ అభ్యర్థులెవరబ్బా అనే చర్చ కూడా జరుగుతోంది. జహీరాబాద్, మెదక్ రెండు పార్లమెంట్ స్థానాల్లో కలిసి 14 అసెంబ్లీ నియోజవర్గాలున్నాయి.

ఐదు కొత్త జిల్లాల పరిధిలో విస్తరించి ఉన్న రెండు పార్లమెంట్ స్థానాల్లో అభ్యర్థులుగా పోటీ చేసి గెలవాలంటే ఆ మేరకు ప్రాచుర్యం, గెలవకల్గిన నాయకులు అవసరం. అలాంటి అభ్యర్థులెవరనే చర్చ ఉంది. ఇతర పార్టీల నుంచి వచ్చే వాళ్లకిస్తారా..? లేక న్యూట్రల్ కోటాలో ఎవరినైనా బరిలోకి దించుతారా..? బీఆర్ఎస్ దేశవ్యాప్తంగా విస్తరించేందుకు కేసీఆర్ ఎంపీగా వెళ్లాల్సి వస్తే మెదక్ నుంచి పోటీ చేస్తారా? వేచి చూడాలి.



403 సర్వే నెంబర్ భూమిని సమగ్ర సర్వే చేయాలి

- ప్రభుత్వ భూమైతే పేదలకు పంపిణీ చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు, నాయకులు యాదగిరి



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని రామచంద్రారెడ్డి కాలనీలోని 403 సర్వే నెంబర్‌లో గల భూములు ఆక్రమణకు గురవుతున్నందున అధికారులు సమగ్ర సర్వే జరిపి ఆ భూమి ఎవరిదనేది నిగ్గు తేల్చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, సీపీఐ(ఎం) సంగారెడ్డి ఏరియా కమిటీ కార్యదర్శి ఎం.యాదగిరి డిమాండ్ చేశారు. రామచంద్రారెడ్డి కాలనీలో ఆక్రమణకు గురైన భూములను గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పరిశీలించారు. ఇళ్లులేని నిరుపేదల్ని కలిసి వారితో మాట్లాడారు. పట్టణంలో కోట్లాది రూపాయల విలువ కల్గిన ప్రభుత్వ భూముల్ని కొందరు కబ్జాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. 403 సర్వే నెంబర్‌లో గల 11 ఎకరాల భూమి ఏమైందనే వివరాల్ని వెల్లడించాలన్నారు. ఆ భూమిపై సమగ్ర సర్వే జరిపించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్లను డిమాండ్ చేశారు. రోడ్డు వైపు గల ఖాళీ స్థలాలను కొందరు ఆక్రమించుకోవడంతో స్థానికంగా ఉన్న నిరుపేదలు అభ్యంతరం తెలిపితే వాళ్లను బెదిరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ భూమి అని తేలితే ఇళ్లు లేని పేదలకు పంపిణీ చేయాలని కోరారు. 403 నెంబర్‌లో గల భూమి ఎంత? ఎవరెవరికి ఎంత కేటాయించారు? ఇంకా ఎంత మిగిలి ఉందో తేల్చాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందన్నారు. వందల కుటుంబాలు ఇళ్లు, స్థలాల్లేక దరఖాస్తులు చేసుకుని ఏళ్ల తరబడిగా తిరుగుతున్నా పట్టించుకోని ప్రభుత్వం ఎకరాల కొద్ది భూములు అన్యాక్రాంతమవుతుంటే ఏం చర్యలు తీసుకుంటోందని ప్రశ్నించారు. రామచంద్రారెడ్డి కాలనీలో గల ప్రభుత్వ స్థలాన్ని కాపాడాల్సిన బాధ్యతను అధికారులు విస్మరిస్తున్నందున్నే కొందరు అలుసుగా తీసుకుని కబ్జాలకు పాల్పడుతున్నట్లు ప్రజలు భావిస్తున్నారన్నారు. 403 సర్వే నెంబర్‌లో ఉన్న భూమి ఎవరిదనేది నిగ్గు తేల్చేందుకు వెంటనే సర్వే చేసి నివేదిక ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు రాజయ్య, స్థానికులు అశోక్, సందయ్య వందలాది మంది మహిళలు పాల్గొన్నారు.

మాచ్నూర్ పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్



నవతెలంగాణ-ఝరాసంగం

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని మాచ్నూర్ గ్రామాన్ని గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. గ్రామంలోని రోడ్డుకు ఇరువైపులా ఎవెన్యూ ప్లాంటేషన్ కింద నాటిన మొక్కలను ఆయన పరిశీలించారు. మొక్కలు ఎండిపోవడంతో సంబంధిత అధికారులపై మండిపడ్డారు. దీంతో ఎంపీడీవోకు షోకాజ్ నోటీసు, ఎంపీఓ కు చార్జి మెమో, ఫీల్డ్ అసిస్టెంట్ కు టెర్మినేట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పథకాలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదని అలాంటివారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం బర్దిపూర్ గ్రామంలోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమన్నీ ఆయన సందర్శించి జ్యోతిర్లింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట డిప్యూటీ తాహసిల్దార్ రాజిరెడ్డి సూపరిడెంట్ మారుతి విట్టోబా, ఏపీ ఓ రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, అవధూత గిరి మహారాజ్, డాక్టర్ సిద్దేశ్వరనంద స్వామి, తదితరులు ఉన్నారు.

గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల భిక్షాటన



నవతెలంగాణ వెల్దుర్తి


మాసాయిపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు అందక పూట గడవక గురువారం భిక్షాటన చేపట్టారు ఇంటింటికి ప్రతి కిరాణం దుకాణానికి వెళ్తూ బిక్షాటన చేపట్టారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు మాట్లాడారు గత మూడు నెలల నుండి రేపు మాపు అనుకుంటూ కాలయాపన చేస్తూ వెట్టిచాకిరి చేయించుకుంటూ ఉండడమే తప్ప వేతనాలు చెల్లింపులో స్థానిక సర్పంచి ఉప సర్పంచ్ కారోబార్ చివరికి ఎమ్మెల్యే మదన్ రెడ్డికి కూడా విన్నవించుకోవడం జరిగిందన్నారు ఎవరు పట్టించుకోకుండా మా బతుకులతో చెలగాటం ఆడారు అని అన్నారు ఇంటిల్లి పాదలం ఉపవాసం ఉండి చాలీచాలని బతుకులు వెలదీస్తున్నామన్నారు మేము పాచి పని చేస్తేనే గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని అందరు సుఖ సంతోషాలతో ఉండి మమ్ములను అసంతోషానికి గురిచేయడం భావ్యం కాదన్నారు మాకు వేతనాలు ఇచ్చేంతవరకు గ్రామంలో చెత్తచెదారాన్ని తీసే ప్రసక్తి లేదని మొండికేశారు. గ్రామపంచాయతీ కార్మికులు ఉన్నారు

బైండోవర్‌ను ఉల్లంఘించిన రౌడీ షీటర్‌కు రూ.50 వేల జరిమానా: సీపీ ఎన్.శ్వేత

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించిన రౌడీ షీటర్‌కు రూ.50 వేల జరిమానా విధించినట్లు సీపీ ఎన్.శ్వేత తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ తొగుట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన రౌడీషీటర్ మన్నె బాగయ్యను అతని సత్ప్రవర్తన కోసం తొగుట ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి జూన్ 2022లో ఎమ్మార్వో వద్ద బైండోవర్ చేసారని, ఆ రౌడీ షీటర్ బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి నేరం చేసాడని, దీంతో స్థానిక ఎమ్మార్వోకు పోలీసులు సమాచారం అందించారని తెలిపారు. ఆయన విచారణ జరిపి నిబంధనలు ఉల్లంఘించిన రౌడీ షీటర్‌కు రూ.50 వేల జరిమానా, జరిమానా డబ్బులు కట్టకుంటే 6 నెలల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న రౌడీలు, కేడీలు, డిసీలు, సస్పెక్ట్ మంచి ప్రవర్తనతో జీవించాలని, ఎవరైనా ప్రజాశాంతికి భంగం కలిగించినా, బెదిరింపులకు గురిచేసినా, బైండోవర్ చేయబడిన వ్యక్తులు నిబంధనలు ఉల్లంఘించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి



నవతెలంగాణ జోగిపేట

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు అం దించాలని అందోలు-జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. అందోలు-జోగిపేట మున్సిపాలిటీలో నూతనం గా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో జరిగిన లబ్దిదారుల ఎంపికలో కొన్ని తప్పిదాలు జరిగాయాని ఆయన ఆరోపించారు. లబ్దిదారుల ఎంపిక సమయంలో తాము అడ్డుకున్నామని, అర్హుల కు ఇవ్వాలని అప్పట్లోనే అందోళన చేసినా, అధికారులు చూసిచూడనట్లు వ్యవహ రించారన్నారు. డబుల్ ఇండ్ల కేటాయింపులో ఇండ్లు ఉన్న వారికి, గ్రమాజంలో పలుకుబడి ఉన్న వారికి, సంపన్నులకు ఇండ్లను కేటాయించారని ఆయన ఆరోపించారు.

డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారుల జాబితాను అధికారులు పునఃపరిశీలన చేయాలన్నారు. మున్సిపల్ పరిధిలో అర్హులైన వారు చాలా మంది ఉన్నారని, నిజమైన అర్హులకు ఇండ్లను వచ్చేలా అధికారులు చూడాలన్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందోళన కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన పంబాల లక్ష్మీ(67) అనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున మృతి చెందింది. విషయం తెలుసుకున్న మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

కాళ్లు కడగొద్దు.. మా కడుపు నింపండి

- కనీస వేతనం రూ.26 వేలలిస్తే.. అదే మేలు
- శుభ్రత అవార్డుల ఖ్యాతి మీకు.. బండచాకిరీ మాకా?
- మావి గొంతెమ్మ కోర్కెలుకావు.. న్యాయమైన డిమాండ్లు
- జీవో 51ను సవరించాలి
- మల్టీపర్పస్ పని విధానం రద్దు చేయాలి
- లేబర్ కోడ్స్ తెచ్చి హక్కుల్ని హరించి మోడీ సర్కారు
- కనీస వేతనాల జీవోలు పట్టని కేసీఆర్.. ఇద్దరూ ఒక్కటే
- ముత్తంగి నుంచి సంగారెడ్డి కలెక్టరేట్ వరకు జీపీ కార్మికుల పాదయాత్ర
- మండుటెండలో కార్మికులు, సీఐటీయూ నాయకుల నడక



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ అవడానికి మురికి, చెత్తాచెదారాన్ని శుభ్రం చేస్తూ పల్లెల పారిశుధ్యాన్ని కాపాడుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల కాళ్ల కడిగి నెత్తిన పోసుకున్నా తప్పుకాదంటూ ప్రధాన మంత్రి మోడీ, ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామ పంచాయతీ కార్మికులనుద్దేశించి గొప్ప మాటలు చెప్పారు. ఆ మాటలు మా గురించి ఎంతో ఆలోచిస్తున్నారనే భావన కల్పించాయి. వాస్తవ పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా మారాయి. బండచాకిరీ చేస్తున్నా మా ఇళ్లు గడవట్లేదు. మా కాళ్లు కడగకపోయినా పర్వాలేదు. కనీస వేతనాలిచ్చి మా కడుపులు నింపండి' అంటూ గ్రామ పంచాయతీ కార్మికులు కదం తొక్కారు. 4 లేబర్ కోడ్స్ రద్దు, కనీస వేతనం రూ.26 వేల అమలు, పర్మినెంట్, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు, స్పెషల్ స్టేటస్ కోసం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర కమిటీ చేపట్టిన పాదయాత్ర జయప్రదం కావాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలంలోని ముత్తంగి నుంచి సంగారెడ్డి కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేశారు. మండుటెండను లెక్కచేయకుండా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి, జీపీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దశరథ, సత్తయ్యతో యాత్ర ముందుభాగాన నడిచారు. ఎర్ర జెండాలు చేతబూని వడివడిగా కదిలారు. ముత్తంగి వద్ద సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. అక్కడి నుంచి సంగారెడ్డి వరకు హైదరాబాద్-ముంబయి హైవేపై యాత్ర కొనసాగింది. కలెక్టరేట్ ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రతినిధి బృందం డీపీఓను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మల్లికార్జున్, రాష్ట్ర కార్యదర్శి బి.మల్లేశం మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల శ్రమను గౌరవించి వాళ్ల కాళ్లు కడిగి నీళ్లు నెత్తిన పోసుకున్నా తక్కువేనంటూ గొప్పలు చెప్పిన కేసీఆర్, మోడీలు పంచాయతీలకు నిధులివ్వకుండా, కార్మికులకు జీతాల్లేకుండా చేస్తున్నారన్నారు. కాళ్లు కడిగేంత గొప్ప సహృదయముంటే పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు రూ.26 వేల జీతం ఎందుకివ్వట్లేదని ప్రశ్నించారు. కనీస వేతనాల జీవోలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో పోరాటాలు చేసిన తర్వాత రూ.8,500 జీతమే ఇస్తున్నారన్నారు. జీవో 51 తెచ్చి 500 జనాభాకు ఒక్కరి చొప్పున వేతనమిస్తామని మెలిక పెట్టడంతో ఒక్కరి జీతాన్ని ఇద్దరు పంచుకుకోవాల్సి వస్తుందన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు మురికి, చెత్తాచెదారాన్ని ఎత్తి గ్రామాల్ని శుభ్రం చేసిన ఫలితంగా వచ్చే శుభ్రత అవార్డుల గొప్పతనాన్ని ప్రభుత్వం ఖాతాలో వేసుకుంటున్నారే తప్ప కార్మికుల శ్రమను గుర్తించి వేతనాలు పెంచడం లేదన్నారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదబీమా సదుపాయాల్ని కల్పించాలన్నారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ మూడు నెళ్లగా కార్మికులకు వేతనాలివ్వడలేదన్నారు. వేతనాలడిగితే నిధుల్లేవని చెబుతున్న ప్రభుత్వం ఎమ్మెల్యేలు, మంత్రుల జీతభత్యాలను పెంచుకునేందుకు నిధులు ఎక్కడివని ప్రశ్నించారు. కార్మికులేమైన గొంతెమ్మ కోర్కెలు కోరట్లేదని న్యాయమైన సమస్యలనే పరిష్కరించాలని కోరుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఐటీయూ చేపట్టిన పాదయాత్రలో పంచాయతీ కార్మికులు దండుగా కదలి వస్తున్నారన్నారు. న్యాయమైన డిమాండ్లను సాధించుకునే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వర్‌రావు, నాయకులు బాబురావు, అశోక్, షబ్బీర్, కిష్టయ్య, వెంకటయ్య, శంకర్, సుదర్శన్ పాల్గొన్నారు. కంది స్టేజీ వద్ద సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆశన్న గౌడ్, రమేష్ గౌడ్ పాదయాత్ర సంఘీభావం తెలిపి మద్దతు పలికి మాట్లాడారు.

కుట్లు, అల్లికలతో మహిళలకు ఉపాధి

- రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు





నవ తెలంగాణ-సిద్దిపేట

కుట్లు, అల్లికలు మహిళలకు మంచి ఉపాధి అవకాశాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట మున్సిపల్ పరిధి 19వ వార్డు అరుంధతి కల్యాణ మండపంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్, రెయిన్బో స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా నిలదొక్కుకునేందుకు, జీవనోపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. సెట్విన్ ద్వారా ఇప్పటికే ఎంతోమంది మహిళలకు కుట్లు, అల్లికలు, మగ్గం వర్క్, బ్యూటీషన్ వంటి రంగాలలో శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందించిందని గుర్తు చేశారు. పట్టణంలో 19వ వార్డులో శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నందుకు రెయిన్బో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రజితను అభినందించారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలందరికీ ప్రభుత్వం ద్వారానే ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యుడు పాల సాయిరాం, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అత్యవసరమైతేనే.. ప్రయివేటు ఆసుపత్రికి పోవాలని, సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నీ రకాల వైద్యులు, సేవలు అందుబాటులో ఉన్నాయని, నిరుపేదలకు ఆపద్బంధు.. సీఎం సహాయ నిధి అందిస్తున్నామని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం నియోజకవర్గ పరిధిలోని 33 మంది లబ్ధిదారులకు రూ.14,33,500 చెక్కులు పంపిణీ చేశారు. ఏళ్ల తరబడి భూ సమస్యకు మంత్రి హరీశ్‌రావు చొరవతో పరిష్కారం లభించింది. నియోజకవర్గ పరిధిలోని నంగునూరు మండలం నాగరాజుపల్లి, కొనాయపల్లి గ్రామ భూ రైతులకు 26 మందికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాకారం కావడంతో లబ్దిదారులలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. అర్హులైన లబ్దిదారులకు పట్టా ప్రొసీడింగ్ కాపీలు మంత్రి చేతుల మీదుగా అందించారు.

వర్షాకాలంలోపు పంచాయతీ రోడ్లన్నీ పూర్తి చేయాలి

నవ తెలంగాణ-కొండపాక: వర్షాకాలం ప్రారంభంలోగా పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ రోడ్ల బీటీ రెన్యూవల్స్ పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సిద్దిపేట సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం పంచాయతీ రాజ్ కమిషనర్ హన్మంతరావు, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా అడిషనల్ కలెక్టర్ ముజమ్మీల్ ఖాన్, పంచాయతీ రాజ్ ఈఈ, ఆర్అండ్ బీ ఈఈ సుదర్శన్, అధికార యంత్రాంగంతో పీఆర్-బీటీ రెన్యూవల్ ప్రగతిపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ రాజ్ ద్వారా 274 పనులు, ఆర్అండ్ బీ ద్వారా 26 పనులు గుర్తించారని తెలిపారు. ఏప్రిల్ నెలాఖరులోగా అన్నీ బీటీ రెన్యూవల్స్ క్వాలిటీతో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్అండ్ బీలో 26 పనులకు గానూ పనులేమీ ప్రారంభం కాకపోవడంపై ఆర్అండ్ బీ అధికారుల తీరుపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీటీ రోడ్ల రెన్యూవల్స్‌పై నిర్లక్ష్యం వహిస్తే అధికారులు ఇంజనీర్లపై చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి వెల్లడించారు. రాజీవ్ రహదారిని కలుపుకుని లింకు రోడ్లు, ఇతర రహదారులు కలిసే చోట ఎక్కువగా వాహనాల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రమాదాలు నివారించడం కూడా మన బాధ్యత అని అన్నారు. 2022 సంవత్సరంలో 299 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. వీటిలో ఎక్కువగా రాజీవ్ రహదారి కలిసే ప్రాంతాల్లో జరిగాయన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పంచాయతీ రాజ్, ఆర్అండ్ బీ ఇంజనీర్లు దృష్టి పెట్టాలని ఆదేశించారు. రాజీవ్ రహదారిపై, లింకు రోడ్లు కలిసే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, సైన్ బోర్డులు, స్మూత్ జాయినింగ్ ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. గజ్వేల్ రింగురోడ్డు మార్చి నెలలోగా ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. 55 కిలోమీటర్ల మేర నిడివి కలిగిన సిద్దిపేట రింగురోడ్డు నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తయ్యేలా చొరవ చూపాలని ఆర్అండ్ బీ డీఈ బాలప్రసాద్‌కు మంత్రి ఆదేశించారు.

ప్రభుత్వ భూములు కబ్జా



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

ప్రభుత్వ సర్వే నెంబర్లు గల భూములను కబ్జా చేసి ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి పట్టాలు పంపిణీ చేశారని బీడీఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బెట ఆనంద్ అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండల ఎమ్మార్వో శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెంకటాపూర్ గ్రామంలోని ప్రభుత్వ సర్వే నెంబర్ 120 గల భూములను కబ్జా చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం నిరుపేద కుటుంబాలను గుర్తించి ఒక్కొక్కరికి 120 గజాల చొప్పున పంపిణీ చేశారన్నారు. అనంతరం వాటి స్థలంలో డబుల్ బెడ్ రూములు నిర్మాణం చేపట్టడం కోసం వారి నుండి పట్టాలు తీసుకున్నారని తెలిపారు. నష్టపోయిన వారికి మరోచోట ఇస్తామన్నారని తెలిపారు. ఇప్పటివరకు ఎలాంటి పట్టాలు ఇవ్వకపోవడంతో వారు నష్టపోతున్నారని అన్నారు. గ్రామంలో ఎన్నో సంవత్సరాల నుంచి నివసిస్తున్న వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న అనర్హులకు గ్రామంలోని స్థానికంగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ ఐడీ లేనివారికి పట్టాలు ఇచ్చారని తెలిపారు. అర్హులకు అన్యాయం చేశారన్నారు. అనర్హులకు పట్టాలు ఇస్తే రూ.లక్ష నుంచి రూ.2 లక్షలకు అమ్ముకుంటున్నారని అన్నారు. నిజమైన అర్హులను సర్వే చేయించి వారిని గుర్తించి ఇంటి స్థలం పట్టాలు పంపిణీ చేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మహేష్ ,ఉమారాణి, దాసు, తదితరులు పాల్గొన్నారు



జీవాలకు తప్పకుండా నట్టల మందు వేయించాలి



నవతెలంగాణ-అమీన్‌పూర్

గొర్రెలు, మేకల కాపర్లు తప్పనిసరిగా జీవాలకు నట్టల మందులు వేయించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అమీన్‌పూర్ మండల పరిధిలోని సుల్తాన్‌పూర్‌లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గొర్రెలకు నట్టల మందు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జీఎంఆర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతీయేడు మూడు సార్లు ఉచితంగా నట్టల మందు పంపిణీ చేస్తోందన్నారు. ఈ మందు ద్వారా జీవాల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. గొర్రెలు, మేకలు కలిగిన రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీపీ దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజు, పశువైద్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జీవితాలు నేటి తరాలకు ఆదర్శం



నవతెలంగాణ-పటాన్‌చెరు

మహనీయుల జీవితాలు నేటి తరాలకు స్ఫూర్తిని కలిగించేందుకే వారి విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న రెండు శివాజీ విగ్రహాల భూమి పూజ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామాల్లో మహాత్మా గాంధీ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇస్నాపూర్ గ్రామంలోని పురాతన శివాలయాన్ని వేద పండితుల సూచనలకు అనుగుణంగా పునర్నిర్మించనున్నట్టు తెలిపారు. నేటితరం యువత మత్తుకు బానిస కాకుండా, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ బాలమణి శ్రీశైలం, ఉపసర్పంచ్ శోభ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ అంజిరెడ్డి, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



రాచన్న స్వామి ఉత్సవాల కోసం మంత్రికి ఆహ్వానం

నవతెలంగాణ-జహీరాబాద్, కోహిర్

రాచన్న స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని మంత్రి హరీశ్‌రావుకు ఆహ్వానం అందించినట్టు దేవాలయ కమిటీ చైర్మెన్ రాజు స్వామి తెలిపారు. కోహిర్ మండలం బడంపేట గ్రామంలో నేటి నుంచి మూడ్రోజులపాటు రాచన్న స్వామి దేవాలయంలో జరుగనున్న బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను రాష్ట్ర ఆర్థిక మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు అందజేసి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా జహీరాబాద్ బీఆర్ఎస్ నాయకులు ఆహ్వానించారు. పార్టీ అధ్యక్షులు నర్సింలు యాదవ్, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, సుభాష్‌రెడ్డి, నామ రవి కిరణ్, ఆలయ ధర్మకర్త రాజు స్వామి, పూజారి జగదీశ్వర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్ నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట సర్దార్ వల్లభాయ్ గంజ్ ఆవరణలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్.శరత్ సందర్శించి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మెన్ వైస్ చైర్మెన్ చింత గోపాల్, కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మగూడెం గ్రామానికి చెందిన గుర్రాల నర్సింలు యాదవ్ వివాహ వేడుకలో పటాన్చెరు నియోజకవర్గ శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేశంగౌడ్, జిన్నారం సర్పంచ్ అంతరెడ్డి గారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ సంజీవ, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి పలువురు స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అంతకుముందు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, జిన్నారం ఎంపీపీ రవీంద్ర గౌడ్ ఉపాధ్యక్షులు గంగు రమేష్, సోలక్‌పల్లి సర్పంచ్ దాసరి శ్రీకాంత్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు వేరువేరుగా హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.



ముమ్మురంగా ఉపాధి పనులు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి అన్నారు. బసంతపూర్, మెటల్‌కుంట, కల్‌బేమల్ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. సర్పంచుతో, ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శితో కలిసి పని జరుగుతున్న ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి.. కూలీలతో మాట్లాడారు. అన్ని గ్రామాల్లో పని చురుగ్గా కొనసాగుతున్నదన్నారు. పని కావాలనుకున్న వారికి తప్పకుండా పని కల్పించాలని సూచించారు. జాబ్ కార్డు లేని వారు పంచాయతీ సెక్రెటరీ, గ్రామ సర్పంచ్‌ను సంప్రదించాలన్నారు. ఆయా సర్పంచులు శ్యామల సంజుయు, పీటర్, ఫీల్డ్ అసిస్టెంట్లు బసంతపూర్ అబ్బాస్‌అలీ, పంచాయతీ సెక్రెటరీ లక్ష్మి, కూలీలు ఉన్నారు.



మాణిక్‌రెడ్డిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించండి

నవతెలంగాణ-సంగారెడ్డి

హైదరాబాద్, రంగారెడ్డి మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ గురువారం సంగారెడ్డి పట్టణంలోని వివిధ పాఠశాలలు, కళాశాలలను సందర్శించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, కోశాధికారి పి. శ్రీనివాసరావులు మాట్లాడుతూ.. విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న పాపన్నగారి మాణిక్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలన్నారు. టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఆర్.సింహాచలం, ఎం.జ్యోతి, నాయకులు కమలాకర్ రావు, సూర్యనారాయణ శర్మ, షకీల్ అహ్మద్, రాజేందర్ కౌర్ తదితరులు పాల్గొన్నారు.

ధరల్లేక నిల్వకు..

నల్లబడుతున్న తెల్లబంగారం

- రేటు పెరుగుతుందన్న ఆశతో రోజులు తరబడి ఇండ్లు, పొలాల దగ్గరే నిల్వకు పత్తి..
- అటు ధర రాక.. ఇటు అమ్మలేక అన్నదాతలు అయోమయం
- సీజన్ నుంచి ధరల స్థిరీకరణ లేకపోవడమే కారణమా?
- సీసీఐ కొనుగోలు లేక సిండికేట్ వ్యాపారమా?
- ధరల స్థిరీకరణపై స్పందించని రైతు సమన్వయ సమితిలు

> 'ఆరుగాలం కష్టించి పత్తి పంటను పండించిన రైతులకు నిరాశ ఎదురవుతుంది. అతివృష్టి అనావృష్టిలను ఎదుర్కొని రైతులు మండలంలో అధిక మొత్తంలో పత్తిని సాగు చేశారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ నుండి పత్తిని తీసి ఇళ్లలో నిల్వ ఉంచారు. అక్టోబర్ మాసంలో క్వింట పత్తి ధర అనేది పదివే లకు అటు ఇటు పలకగా గత మూడు నెలల కాలంలోనే ధరలు తగ్గడంతో రైతులు అయోమయానికి గురవుతు న్నారు. క్వింటా పత్తి ధర ఒకేసారి రెండు నుంచి మూడు వేల రూపాయలు తగ్గడంతో రైతులు అమ్మడానికి మొగ్గు చూపడం లేదు. ప్రస్తుతం ధరలు పెరగకపోయినా ముందు ముందు పెరగవచ్చనే ఆశతో ఇంకా వేచి చూస్తున్నారు.'

నవతెలంగాణ-ఝరాసంగం

జిల్లావ్యాప్తంగా దాదాపు మూడు లక్షల పైగా పత్తి దిగుబడి వచ్చిందని..మండలంలో అధిక మొత్తం పత్తి సాగుకే రైతులు ప్రాధాన్యతనిచ్చి 25,500 ఎకరాల్లో పత్తి పంటలు సాగు చేశారని వ్యవసాయ అధికారులు తెలిపారు. నేల స్వభావాన్ని బట్టి ఒక ఎకరా పొలంలో ఐదు నుంచి 14 క్వింటాళ్ల పత్తి దిగుబడులు రావచ్చని అంచనా వేశారు. అయితే ఎకరం పత్తి సాగుకు.. విత్తనాల నాటినప్పటినుండి కలుపుతీత, మందుల పిచికారి, పత్తి తీత తదితర పనులకు పెట్టుబడిగా రూ.30 నుంచి 40 వేల వరకు ఖర్చు వస్తున్నదని రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికే పత్తితీత కూడా పూర్తయింది. ఇదే నెలలో గత సంవత్సరం పత్తి ధర క్వింటాలకు రూ.10,000 పలకగా ప్రస్తుత సంవత్సరం కూడా అదే ధర ఉంటుందనే ఆశతో రైతులు ఇండ్లలోనే నిల్వ ఉంచారు. కానీ ఈ నెలలో కూడా ధరలు పెరగకపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. ఇండ్లల్లో స్థలాలు లేకున్నా ప్రైవేటు వ్యక్తుల వద్ద షెల్టర్లు అద్దెకు తీసుకుని పత్తిని నిల్వ ఉంచారు. మరికొందరు పొలాల వద్దనే టార్పలిన్ కవర్ల సాయంతో మండేలుగా ఏర్పాటు చేసి నిల్వ ఉంచారు. ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ మాసంలో మార్కెట్ ధర రూ.9,500 పలకగా, నవంబర్ నెలలో రూ.8,500 పైచిలుకు పలికి, డిసెంబర్‌లో రూ.7,600కు పడిపోయింది. ప్రస్తుతం 7,600 నుండి రూ.7,800 మార్కెట్లో ధర పలుకుతోంది. భవిష్యత్తులో మంచి ధర తెచ్చిపెడుతుందనీ అనుకున్నా తెల్ల బంగారం ధరలు తగ్గడంతో పెట్టుబడులు సైతం చేతికి వస్తాయో... రావో? అని రైతులు వాపోతున్నారు.

ధరల స్థిరీకరణపై పనిచేయని రైతుబంధు సమితిలు..

తెలంగాణ రాష్ట్రం రైతు సమన్వయ సమితి పేరిట కార్పొరేషన్ ఏర్పాటు చేసి 2018లో ఉత్తర్వులు జారీ చేసింది. దీని తర్వాత 'రైతుబంధు సమితి'గా పేరు మార్చింది. రైతుబంధు సమితుల ద్వారా రైతులందరినీ సంఘటితపరచాలనేదే ప్రభుత్వ లక్ష్యం. అయినా మండలంలో ఏ ఒక్క రైతు సమన్వయ సమితి కూడా రైతుల పక్షాన నిలబడి మద్దతు ధరల కల్పనకు కృషి చేసిన దాఖలా లు లేవు. వాస్తవానికి రైతుబంధు సమితిలు రైతులు పండించిన వివిధ పంటల ఉత్పత్తి, ఉత్పాదకాలను పెంపొం దించి వాటికి మద్దతు ధర కల్పించడం ఈ సమితిల యొక్క ముఖ్య ఉద్దేశం. మండలంలో అధిక మొత్తంలో రైతులు పత్తి పంటను సాగు చేసి మార్కెట్లో మద్దతు ధర లేక రైతులు విలవిలలాడుతున్నారు. మార్కెట్లో మద్దతు ధర లభించి నప్పుడు వీటితో జోక్యం చేసుకుని మంచి ధర అందేలా ఈ సమితిలు చూడాల్సిన బాధ్యత ఉంది. కానీ అక్టోబర్ నుండి పత్తి దిగుబడులు వచ్చి రైతులు మద్దతు ధర లేక ఇండ్లలో నిల్వ చేసుకుని మద్దతు ధర కోసం వేచి చూస్తున్నప్పటికీ మద్దతు ధర కల్పించడంలో రైతు సమన్వయ సమితిలు జిల్లాలో విఫలమవుతున్నాయని జోరుగా రైతుల్లో చేర్చ కొనసాగుతోంది.

మండల పరిధిలోని 33 గ్రామాలలో దాదాపు 30 గ్రామ రైతు బంధు సమితీలు ఉన్నాయి. ఒక్కొక్క సమితు లల్లో 15 మంది సభ్యులను నియమించారు. వీరిలో ఐదుగురు మహిళా సభ్యులు ఉంటారు. అంటే మండల పరిధిలో మొత్తంగా 450 మంది సభ్యులు నియామక మయ్యారు. అయినా రైతుల పక్షాన నిలబడి రాజకీయంగా రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడంలో వీరు విఫలవయ్యారని స్పష్టంగా తెలుస్తోంది. ప్రస్తుత సంవత్సరం మండలంలో అధిక మొత్తంలో పత్తి దిగుబడులు వచ్చిన మార్కెట్లో మద్దతు ధర లేక రైతులు అయోమయానికి గురవుతున్నారు. కానీ పెట్టుబడుల అనుగుణంగా వీరికి మద్దతు ధరను కల్పించే విషయంలో మండల రైతు బంధు సమితులు ఫెయిలయ్యాయని ప్రజల్లో చర్చ కొనసాగుతోంది.

ధర కోసం వేచిచూస్తున్న..



12 ఎకరాల్లో పత్తిని సాగు చేశాను. ఒక ఎకరాకు 9 నుంచి 10 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చింది. అక్టోబర్ నెలలో నుంచి పత్తి తీత నవంబర్ మాసం వరకు పూర్తయింది. ప్రస్తుతం మార్కెట్లో ధరలు తగ్గిపోవడంతో ఇంటిలోనే నిల్వ ఉంచాం. మంచి ధర కోసం వేచి చూస్తున్నా.

– క్రిష్ణ, యువరైతు, కొల్లూర్ గ్రామం




టార్పాలిన్ కవర్లలో నిల్వ చేసిన పత్తి..



ఓ రైతు ఇంట్లో నిల్వ చేసిన పత్తి..

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- 18 ఏండ్లు పైబడిన ప్రతీ ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలి
- ఇప్పటి వరకు 3,82,628 మందికి పరీక్షలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం జిల్లాలో దిగ్విజయంగా కొనసాగుతున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమంలో 18 ఏండ్లు పైబడిన వారందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కంటి వెలుగు శిబిరాలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగు రెండో విడత లో భాగంగా ఇప్పటివరకు (ఫిబ్రవరి 23వరకు) జిల్లాలో 3,82,628 మందికి కంటి పరీక్షలు చేసినట్టు తెలిపారు.అందులో 1,79,723 మంది పురుషులకు, 2,02,879 మంది మహిళలకు,11 మంది ట్రాన్స్‌జెండర్లకు కంటి పరీక్షలు నిర్వహించారన్నారు. ఈ శిబిరాల్లో ఇప్పటివరకు 39,816 మందికి రీడింగ్ గ్లాసెస్ అందజేశారని.. 31,441 మందికి ప్రిస్క్రైబ్డ్ అద్దాలు అవసరమని గుర్తించారన్నారు. ప్రిస్క్రిబ్ అద్దాలను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. 3,11,370 మందికి ఎలాంటి కంటి సమస్యలు లేనట్లు గుర్తించారని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 153 గ్రామ పంచాయతీలలో, మున్సిపాలీల్లోని 59 వార్డులలో పూర్తి స్థాయిలో కంటి పరీక్షలు పూర్తయినట్లు పేర్కొన్నారు. 49 గ్రామ పంచాయతీలలో, 17 మున్సిపల్ వార్డులలో కంటి వెలుగు శిబిరాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ నెల 25న సంగారెడ్డి నియోజకవర్గ జర్నలిస్టులకు ప్రత్యేకంగా సంగారెడ్డి లోని సెంట్ ఆంటోనీ డిగ్రీ కళాశాలలో కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శిబిరంలో అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు ఉచితంగా ఇస్తారని తెలిపారు. కంటికి సంబంధించి ఏ సమస్యలున్నా నిర్లక్ష్యం చేయవద్దన్నారు. 18 ఏండ్లు పైబడిన వారందరూ కంటి వెలుగు శిబిరాలలో కంటి పరీక్షలు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు.

పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అందట్లేదు



నవతెలంగాణ-పటాన్‌చెరు

గ్రామాల సర్వతో ముఖభివృద్ధిలో పాలు పంచుకుంటున్న గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయడంలో ఈ పాలకులకు చేతులు రావడం లేదని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లికార్జున్ ధ్వజ మెత్తారు. పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రుద్రారం నుంచి సంగారెడ్డి వరకు చేపట్టిన పాద యాత్రను గురువారం మండలంలోని రుద్రారం లో మల్లికార్జున్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులు గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం ప్రభుత్వాలకు అవార్డులు తెచ్చే విధంగా పనిచేస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయడం లేదని కనీస వేతనాలు అమలు చేయకపోవడం దారుణమన్నారు. ఈ నెల 12న చేపట్టిన రాష్ట్ర పాదయాత్ర 28న హైదరాబాదులో ముగుస్తుందని అప్పట్లోపు ముఖ్యమంత్రి ఆలోచించి సమస్యలు పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 46 వేల మంది ఉన్న గ్రామపంచాయతీ కార్మికులు ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు ఇతర గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పెరుగుతున్న ధరల కనుగుణంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఈఎస్ఐపీఎఫ్ అమలు చేయాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల పోరాట ఫలితంగా రూ.8500 వస్తున్న అవి కూడా సక్రమంగా రావడం లేదన్నారు. పోరాటం సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు దేవుళ్లతో సమానంగా పోల్చిన ముఖ్యమంత్రి పంచాయతీ కార్మికులు పనిచేస్తేనే రాష్ట్ర ప్రభుత్వాలకు అవార్డు వస్తున్న సంగతిని మర్చిపోయారా అని గుర్తు చేశారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వేతనాలు పెంచాలని లేదంటే పోరాటం తప్పదని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు, సహకార్యదర్శి యాదగిరి, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్తయ్య, దశరథ్ గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కల్హేర్

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిఐఓ శశాంక్ అన్నారు. నిజాంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మేఘ్యా నాయక్‌తాండాలో, ఖేడ్ లోని ఐదో వార్డులో కొనసాగుతున్న కంటివెలుగు క్యాంపు శిబిరాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. కంటి వెలుగు క్యాంపస్ శిబిరాల వద్ద సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని మండల వైద్యాధికారి రాహుల్ చౌహాన్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిజిస్ట్రేషన్ అయ్యార్ మిషన్‌తో కంటి పరీక్షలు నిర్వహించే విధానాన్ని పరిశీలించారు. ట్యాబ్ వన్ టాప్ టూ లో ఆన్లైన్లో వివరాలు కరెక్ట్‌గా పకడ్బందీగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కంటి వెలుగు క్యాంపు శిబిరం కొనసాగుతుందన్నారు. 18 ఏండ్లు పైబడిన వారు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. పరీక్ష చేయడంతో పాటు వారి కంటి సామర్థ్యాన్ని బట్టి కళ్ల అద్దా లు, మందులు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. సరిపడా అద్దాలు క్యాంపు శిబిరంలో అందుబాటులో లేకపోతే జిల్లా కేంద్రం నుంచి తెప్పించి వెంటనే పంపిణీ చేయాలని మెడి కల్ ఆఫీసర్‌కు, ఏఎన్ఎంలకు సూచించారు. క్యాంప్ మెడికల్ ఆఫీసర్లు సుశీల్ కుమార్, అఖిల, ఎంపీహెచ్ఏ మెయిల్ జట్ల భాస్కర్, మండల హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



సిర్గాపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని కడ్పల్‌లో కొనసాగుతున్న కంటి వెలుగు క్యాంపు శిబిరాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ విజయ్‌కుమార్ గురు వారం సందర్శించారు. ఇక్కడ గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరంలో గురువారం వరకు 257 మందికి కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. పిహెచ్ఎన్ నిర్మల, మండల హెల్త్ సూపర్వైజర్ సుగుణ, క్యాంపు మెడకల్ ఆఫీసర్ అరవింద్, అర్థమా ట్రిస్ట్ సరిత, ఎంపిహెచ్ఏ మెయిల్ తారసింగ్, రామ్ చందర్, ఏఎన్ఎంలు స్వరూప, రామలక్ష్మి, పిహెచ్‌సి డీఈఓ మీనా, క్యాంపు డీఈవో ప్రవీణ్,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.35 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని శివనగర్ గ్రామంలో రూ.35 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి గురువారం సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేష్ గౌడ్, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ నిధులతో పాటు కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల సహకారంతో గ్రామీణ రహదారుల నిర్మాణానికి అత్యద్భుతమైన కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ఇటీవల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా జన్నారం మండలానికి రెండుకోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందన్నారు. తద్వారా ప్రతి గ్రామంలో సీసీరోడ్లు, గ్రామాల మధ్య అంతర్గత రహదారుల నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో సమిష్టిగా ముందుకు సాగాలన్నారు. సర్పంచ్ రేఖా కృష్ణ, ఎంపీటీసీ బత్తుల సంతోషి మహేష్, మాజి సర్పంచ్ పూజారి రాజు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పార్టీ మండల అధ్యక్షులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఊరడమ్మా జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని షాద్‌నగర్(గట్‌పల్లిలో) ఊరాడమ్మా విగ్రహ ప్రతిష్టపన పురస్కరించుకొని కొనసాగుతున్న జాతరలో ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెనుకటి కాలంలో జాతర ఉత్సవాలను తిలకించేందుకు దూర ప్రాంతంలో నుండి ఎడ్లబండ్లను, ట్రాక్టర్లలోనూ జనాలు తరలి వచ్చేవారు అన్నారు. నేడు ప్రయాణ సౌకర్యము అందుబాటులోనికి రావడంతో ఎప్పటికప్పుడు వాహనాలు ఏర్పాట్లు చేసుకుని జాతరకు అధిక సంఖ్యలో వస్తున్నారన్నారు. జాతర ఉత్సవాలను గ్రామస్తులందరూ ఐక్యమత్యంతో జరపడం సంతోషంగా ఉందన్నారు. ఆయన వెంట రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మఠం భిక్షపతి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నర్సింలు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్ గౌడ్, వరం చైర్మెన్ వీరారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బసవరాజ్, పార్టీ గ్రామాధ్యక్షుడు ఆనంద్ స్వామి, వీరారెడ్డి, మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శివాజీ రావు తదితరులు ఉన్నారు.

పెండ్లి చేసుకున్న అమ్మాయిది తక్కువ కులమని..

మరొకరితో పెండ్లికి సిద్ధమైన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

- దళిత అమ్మాయికి న్యాయం చేయాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మానిక్



నవతెలంగాణ-సంగారెడ్డి


ప్రేమించి పెళ్లి చేసుకుని.. అమ్మాయిది తక్కువ కులమని తెలిసి వదిలిపెట్టి, మరొక అమ్మాయితో పెళ్లికి సిద్ధమైన సంతోష్‌ను కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. గురువారం సంగారెడ్డి కేవీపీఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన సంఘం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. భువనేశ్వర్ నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడ్డ బి.సి కులానికి చెందిన లింగం సంతోష్ అనే వ్యక్తి ముత్తంగికి చెందిన సౌందర్య అనే దళిత అమ్మాయిని ప్రేమించి 2019లో ఆర్య సమాజంలో పెండ్లి చేసుకున్నాడన్నారు. వారు గత మూడేండ్లుగా ఇస్నాపూర్‌లో ఉంటున్నారని.. వారికి పాప కూడా పుట్టిందన్నారు. అయితే తన భార్యది తక్కువ కులమనే నెపంతో సౌందర్యను, చిన్నారిని ఇక్కడే వదిలేసి.. తల్లిదండ్రుల దగ్గరికి వెళ్లిన సంతోష్.. వరకట్నం కోసం అతని కులానికి చెందిన మరోక అమ్మాయితో వివాహానికి సిద్ధపడ్డాడన్నారు. ఇది చాలా దారుణ మని.. ఇలాంటి నిత్య పెండ్లి కొడుకుల్ని, అమ్మాయిల్ని మోసం చేసే వాళ్ళని కఠినంగా శిక్షించాలని మాణిక్ డిమాండ్ చేశారు. కాగా బాధిత మహిళను కేవీపీఎస్ నాయకులు కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంబేద్కర్ నగర్‌లోని భర్త ఇంటిముందు న్యాయం కోసం కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళనకు దిగిన సౌందర్యకు అన్ని సామాజిక సంఘాలు మద్దతు ఇవ్వాలన్నారు. ప్రేమించినప్పుడు లేని కులం ఇంటి దగ్గరికి రాగానే ఎట్లా వస్తుందన్నారు. దళిత అమ్మాయి ని మోసం చేసిన సంతోష్, వాళ్ళ కుటుంబ సభ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, వరకట్నం, గృహ హింస కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా సహకార కార్యదర్శి ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు దాస్ పాల్గొన్నారు.

వివాహా వేడుకల్లో పాల్గొన్న పీసీసీ సభ్యులు



నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ మున్సిపల్‌కి చెందిన మెట్టు పండరినాథ్ కూతురి వివాహ వేడుకలో టీపీసీసీ సభ్యులు కే.శ్రీనివాస్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణఖేడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలి, ఖేడ్ పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిలు పటేల్, పాల్గొన్నారు.



సాయిని మహేశ్‌ను పరామర్శించిన దర్వు ఎల్లన్న



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిని మహేశ్ తండ్రి సాయిని గాలయ్య(72) ఇటీవల మృతి చెందాడు. గురువారం సెంట్రల్ ఫిలిమ్స్ సెన్సార్ బోర్డు సభ్యులు డా.దరువు ఎల్లన్న, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్‌లు పరామర్శించి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతుడి చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి వెంట బీజేపీ మర్కుక్ మండలాధ్యక్షులు టి.రమేష్, బీజేపీ గజ్వేల్ నియోజకవర్గ కో కన్వీనర్ బండారు మహేష్ , బీజేపీ గజ్వేల్ టౌన్ అధ్యక్షులు ఉప్పల మధు, నాయకులు పెండ్యాల శ్రీనివాస్, పంజాల వెంకటేష్ గౌడ్, తదితరులున్నారు.

పేదింటి వధువుల వివాహాలకు పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు సేవారత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ గురువారం పేదింటి వధువుల వివాహాలకు పుస్తె మట్టెలు అందజేశారు. కౌడిపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మి కూతురు పోచమ్మ వివాహానికి, సూరారం గ్రామానికి చెందిన బోండ్ల మంజుల కూతురు మమత వివాహానికి. చిన్న గొట్టి ముక్కుల గ్రామానికి చెందిన మన్నే రాధా కృష్ణ దంపతుల కూతురు సారిక వివాహానికి, వెల్దుర్తి మండల్ శెట్టిపల్లి గ్రామానికి చెందిన బుజ్జమ్మ సంతోష్ దంపతుల కూతురు సరస్వతి వివాహానికి . నర్సాపూర్ మండలం రుస్తుంపేట గ్రామానికి చెందిన పోచమ్మ కుమారుడు సహదేవ్ వాణి వివాహానికి బండారి గంగాధర్ పుస్తె మట్టెలు అందజేశారు.

ఆధ్యాత్మిక నృత్య ప్రదర్శనకు ఏర్పాట్లు చేయాలి

- టెలికాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాజర్షిషా



నవతెలంగాణ-మెదక్ రూరల్

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల ఆలయ ప్రాంగణంలో పరంపర సౌజన్యంతో శ్రీదేవి నృత్యాలయ ఆధ్యాతిక నృత్య ప్రదర్శనను ఈ నెల 27వ తేదిన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై అధికారులకు గురువారం టెలికాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక, వైద్య శాఖామాత్యులు హరీశ్‌రావు ఆదేశానుసారం పరంపర సౌజన్యంతో జిల్లా యంత్రాంగం ద్వారా ఏర్పాటు చేస్తున్న ఈ నృత్య ప్రదర్శన విజయవంతమయ్యేలా అధికారులందరు సమిష్టిగా, సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమం సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి హరీశ్‌రావు తోపాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పీ చైర్‌పర్సన్ , మహిళా కమీషన్ చైర్ పర్సన్, ఆలయ చైర్మన్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఆహ్వానితులందరూ సాయంత్రం 5.30 గంటలలోగా వచ్చేలా పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమాలను తిలకించే విధంగా ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేసి కుర్చీలు వేయాలని ఆర్.డి.ఓ. సాయిరాం, ఆలయ ఈఓ శ్రీనివాస్‌లకు సూచించారు. స్వయం సహాయక సంఘ సభ్యులను సమీకరించాల్సిందిగా డీఆర్ డీఓను, 8,9 వ తరగతి విదార్థులను సమీకరించాల్సిందిగా డీఈ ఓకు ఆదేశించారు. విద్యుత్‌లో అంతరాయం లేకుండా చూడాల్సిందిగా విద్యుత్ ఎస్ఈకి, కార్యక్రమాలను వీక్షించే వారికి వాటర్ బాటిళ్లను అందించా లని మిషన్ భగీరథ అధికారికి, రోప్ పార్టీ, వెహికల్స్ పార్కింగ్, బందోబస్త్ ఏర్పాటు చూడవలసినదిగా డిఎస్పీకి సూచించారు. ఇటీవలే ఏడుపాయల జాతరను ఘనంగా నిర్వహించుకున్నామని, అదే స్ఫూర్తితో ఈ ఆధ్యాత్మిక కార్యక్ర మాన్ని విజయవంతం చేసేలా చక్కటి ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. సమయం తక్కువగా ఉన్నందున శీఘ్రగతిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ప్రతిమాసింగ్, రమేష్, పరంపర ప్రతినిధి శశి, ఆర్.డి.ఓ. సాయి రామ్, జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

ముద్దాయిపేటలో యునాని వైద్య శిబిరం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం ముద్దాయి పేటలో గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో యునాని వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులను యునాని ఫార్మసిస్ట్ డి జ్యోతి అందజేయగా, సిబ్బంది గ్రామస్తులకు ఆయుష్ కరదీపికలు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో యునాని వైద్యులు డాక్టర్ రజాక్, ఫార్మసిస్టు డి జ్యోతి, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ సిబ్బందికి దుస్తులు పంచిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్



నవతెలంగాణ-మెదక్ టౌన్

పురపాలక సంఘ కార్యాలయం శానిటేషన్ విభాగం, నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న సిబ్బందికి మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, వైస్ చైర్మన్ ఆరెళ్ల మల్లికార్జున్ గౌడ్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ప్రతిరోజు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో, త్రాగునీరు కూడా ఎప్పటికప్పుడు ఆయా వార్డులలో ఎల్లవేళలా సరఫరా చేస్తున్నారన్నారు. పారిశుధ్య సిబ్బందిని కొనియాడుతూ మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురావాలని స్వచ్ఛ సర్వేక్షన్‌లో కూడా మంచి ర్యాంకు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.వి జానకిరామ్ సాగర్, డీఈ మహేశ్, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సీనియర్ అసిస్టెంట్ చంద్రమోహన్, నాయకులు గడ్డమీది కిష్ట గౌడ్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ స్ప్రేతో రైతులకు మేలు



నవతెలంగాణ-కోహెడ

డ్రోన్ సాయంతో వరి పంట చీడపురుగుల భారిన పడకుండా అధునాతన పద్ధతిలో మందు వెదజల్లడంతో రైతులకు మేలు చేకూరుతుందని కూరెళ్ల గ్రామ సర్పంచ్ గాజుల రమేష్ అన్నారు. గురువారం మండలంలోని కూరెళ్ల గ్రామంలో రైతు ఆకుల నర్సయ్య వ్యవసాయ వరి పొలంలో సింగరాయ మండల సమాఖ్య ఆధ్వర్యంలో అగ్రిక్రాప్ కంపెనీ డ్రోన్ స్ప్రే పరికరంతో వరిపంటకు పిచికారి చెసే పద్ధతిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎకరానికి 700 మిల్లీ లీటర్లు మాత్రమే రసాయన మందు, తక్కువ నీటితో డ్రోన్ స్ప్రే చేయవచ్చునని, రైతులకు సమయం కూడ ఆదా అవుతుందన్నారు. డ్రోన్ నుంచి వచ్చే గాలి వలన వరిపంటలో క్రిమికీటకాలు నశించే అవకాశం ఉందన్నారు. ఎకరానికి ఐదు వందల రూపాయలతో అందుబాటులో ఉందని రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మార్గం తిరుపతి, బండారి నరేష్, రైతులు ధర్మయ్య, బండారి శ్రీనివాస్, చిట్యాల శంకరయ్య, బండారి కనుకయ్య, ఆకుల రాజయ్య, బండారి మల్లయ్య, చేపూరి ఐలయ్య, బండారి హనుమయ్య, బండారి రమేష్, ఆకుల బుచ్చిబాబు,. అగ్రిక్రాప్ నుంచి శిక్షణ ఇవ్వటానికి వచ్చిన నవీన్ ,సూర్య, సీతారామయ్య పాల్గొన్నారు.

పది ప్రత్యేక తరగతులను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి



నవతెలంగాణ-పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్న పేటలో నిర్వహిస్తున్న పదవ తరగతి ప్రత్యేక తరగతులను మండల ప్రత్యేక అధికారి అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ భీమయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు సంబంధించి రికార్డులను ఆయన పరిశీలించారు. ప్రత్యేక తరగతులకు సంబంధించిన వివరాలను సంబంధిత ఉపాధ్యాయురాలు సుకన్యను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులకు సంబంధించిన విషయాలతో పాటు మధ్యాహ్న భోజనం తదితర విషయాలను పాఠశాల ఉపాధ్యాయులు జంగం వీరేశంను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక తరగతులు సమయం ముగిసే వరకు నడపడం పట్ల ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.

పిల్లలను సక్రమంగా చూసుకునే బాధ్యత తల్లిదండ్రులదే

- సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

పిల్లలను సక్రమంగా చూసుకునే బాధ్యత వారి తల్లిదండ్రులదేనని గోమారం సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి అన్నారు. గురువారం శివంపేట మండల పరిధిలోని గోమారం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో బాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి మాట్లాడుతూ చిన్నపిల్లలు మంచి మార్గంలో నడవాలంటే తల్లిదండ్రులు పిల్లలకు కనీస అవసరాలు తీర్చాలని అన్నారు. చిన్నపిల్లలను పనులకు పంపించకుండా పాఠశాలలకు పంపించాలని ఆమె సూచించారు. చిన్నపిల్లలను శారీరకంగా, మానసికంగా వేధించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ నరసింహారెడ్డి,, ఉప సర్పంచ్ కాముని శ్రీనివాస్, వార్డు సభ్యులు వేణుగోపాల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, అంగన్వాడి టీచర్ పద్మ, ఏఎన్ఎం మాధవి, స్వచ్ఛంద సంస్థ సభ్యులు నరసింగరావు, భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ

నవతెలంగాణ-చేగుంట : చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో రెండో విడత గొర్రెలకు, మేకలకు ఉచిత సామూహిక నట్టాల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం గురువారం పశువైద్యాధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టారు. అనంతరం గొర్రెలు, మేకలకు మందులు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలు, మేకలు ఈ మందులు వాడటం వల్ల శరీర బరువు పెరిగి ఆరోగ్యంగా ఉండి, మంద త్వరగా ఎదుగుతుందన్నారు.గొర్ల కాపరులకు సూచించారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రామకృష్ణ, గోపాల మిత్రులు ప్రశాంత్, రాజమణి, ప్రభుదాస్, ప్రజలు, పాల్గొన్నారు.

రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తాం

- హాత్ సే హాత్ జోడో యాత్రలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-చేగుంట

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులందరికీ రెండు లక్షల రూపాయలు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. చేగుంట మండలం మక్క రాజుపేట గ్రామ పంచాయతీ పరిధి రైన్ చెరువ్వా తండాలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన హత్ సే హత్ జోడో యాత్ర, దివంగత మాజీ మంత్రివర్యులు ముత్యం రెడ్డి ఆశయ సాధనకై దుబ్బాక ఆత్మగౌరవ యాత్రలో భాగంగా తండాలో ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తండావాసులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పటి వరకు ఎక్కడా నిర్మించలేదన్నారు. బానోతు పిట్లి తన మూడెకరాల భూమికి ధరణి వెబ్సైట్లో ఒక్క ఎకరా 20 గుంటలు మాత్రమే వస్తుందని తమ గోడును వెళ్లబోసుకుంది. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్యాస్ ధర రూ.500లకు ఇప్పిస్తామని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని, వృద్ధాప్య పింఛన్లు ఐదువేల వరకు పెంచుతామని, ఇక రైతులకు రెండు లక్షల రూపాయలు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. రాష్ట్రంలో అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. బీజేపీ తెలంగాణ ప్రభుత్వాలు ఇన్ని సంవత్సరాల పాలనలో ప్రజలను మోసం చేస్తున్నారని, ధరణి వెబ్సైట్ వల్ల రైతులకు మోసమే తప్ప లాభాలేం లేవన్నారు. తెలంగాణను అద్దంలో పెట్టి చూపించి,హైటెక్ చేశామని మాటల గారడితో ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చెప్పే కల్లబొల్లి మాటలు విని ఎవ్వరు మోసపోవద్దని, కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశ బోయిన శ్రీనివాస్, వడ్ల నవీన్, స్టాలిన్ నర్సింలు, గణేష్, బాద్య కిష్టారెడ్డి, పడాల రాములు, లాలు, కర్నాల శ్రీనివాసరావు, గొడుగుపల్లి మాజీ ఎంపీటీసీ మద్దెల స్వామి, గొల్లపల్లి కనకయ్య, తొగుట కాంగ్రెస్ పార్టీ ఎంపీపీ, తండా నాయకులు గణేష్, చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్



నవతెలంగాణ-మద్దూరు

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జనగామ జిల్లా పాలకుర్తి నుంచి హైదరాబాద్ వరకు ఈ నెల 12 నుంచి 28 వరకు చేపట్టే ఈ పాదయాత్రకు సంఘీభావంగా దూల్మిట్ట మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు పాదయాత్ర నిర్వహించినట్లు ఆయన తెలిపారు తెలంగాణలో సుమారు 40 వేల మంది గ్రామ పంచాయితీ కార్మికులు పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, వాటర్ సప్లై, కారోబార్, బిల్ కలెక్టర్లు, ఆఫీస్ నిర్వహణ తదితర పనులు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు వీరిలో అత్యధికులు దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు చెందిన పేదలే ఉన్నారని ఆయన తెలిపారు ఉమ్మడి రాష్ట్రంలోనూ తెలంగాణ వచ్చిన తర్వాత కూడా వీరు నిరాదరణకు గురవుతున్నారన్నారు. సమస్యల పరిష్కారం కోసం సుదీర్ఘకాలంగా పోరాడుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు రాజకుమార్, మల్లయ్య, రాజు, లక్ష్మి రత్న, గోపి, తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో రెబ్బవరపు జేమ్స్ ఆధ్వర్యంలో ఐసిఎం (రెస్క్యూ పింక్) ప్రాజెక్ట్ ద్వారా అపోలో హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని మహిళా సంఘాలు పిల్లలకు ఉచితంగా పరీక్షలు చేసి వైద్యం అందించారు. బలానికి టానిక్ బాటిల్స్, క్యాల్షియం గోలీలు వివిధ రకాల గోలీలను అందించారు. వైద్యులు డాక్టర్ కవితా రెడ్డి (ఫిజీషియన్), డాక్టర్ నికిత (గైనకాలజిస్ట్)లు వైద్య పరీక్షలు చేశారు. పాఠశాల హెడ్మాస్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ మహిళలు చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో రెస్క్యూ పింక్ జిల్లా కోఆర్డినేటర్ అరుణ కుమారి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. నిజాంపేట మహిళల తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మహిళా సంఘాల మహిళలు డాక్టర్లను, కోఆర్డినేటర్, హెడ్మాస్టర్, చైర్మన్‌లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ పింక్ జిల్లా కోఆర్డినేటర్ అరుణకుమారి, స్వప్న, విక్టర్, గ్రామ నాయకులు లక్ష్మీనరసింలు పాఠశాల చైర్మన్ బాగులు . ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్. ఉపాధ్యాయులు వినోద్, శ్వేత, మహిళా సంఘాలు బండారి చంద్రకళ, నాగమణి, కవిత, మ్యాకల సంతోష, మ్యకల రేఖ గరుగుల మంజుల, బండారి చిన్నక్క, నరసవ్వ, జయమ్మ, లావణ్య, సరోజ, స్వప్న, రేవతి, తదితరులు పాల్గొన్నారు

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనతో ఉండాలి

- ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి పేర్కొన్నారు. మనోహరాబాద్ మండల కేంద్రంలోని అవని గార్డెన్‌లో ఏర్పాటు చేసిన రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణలో సాంస్కృతిక సాంప్రదాయ పద్ధతిలో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారని పేర్కొన్నారు. దైవారాధన శాంతి సహనంతో ప్రతి ఒక్కరూ మెలగాలని ఆయన సూచించారు. అనంతరం ఆలయ వ్యవస్థాపకులు రాకల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవానికి హాజరైన జడ్పీ చైర్ పర్సన్ రాకల హేమలత శేఖర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ మెదక్ ఇన్చార్జ్ నర్సారెడ్డి, భూపతిరెడ్డి, వేణుగోపాల్ యాదవ్, స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ పొన్నం తరుణ్ గౌడ్, కొంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ శివకుమార్ గౌడ్, గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్. జెడ్పీటీసీ పి.మహేష్ గుప్తా, శివంపేట్ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఉప్పల సంతోష్ గుప్తాలతోపాటు హాజరైన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ముల్లన్నను దర్శించుకున్న కమిషనర్‌లు





నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జున స్వామిని రాష్ట్ర పంచాయతీ రాజ్ స్పెషల్ కమిషనర్లు (నరేగా) సౌమ్య ప్రసాద్ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ హన్మంతరావు గురువారం వేరువేరుగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ అధికారులు, మండల పరిషత్ కార్యాలయ సుపరిండెంట్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణానికి చెందిన చంద్రకళ లక్ష్మీనారాయణ దంపతుల కుమారుడు సందీప్ కుమార్ ఉదయశ్రీ వివాహం గురువారం పట్టణంలోని ఆనంద్ గార్డెన్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకలకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సూరారం నరసింహులు, పాల్గొన్నారు.

రెడ్డిపల్లిలో మార్కండేయ ఆలయ నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-నర్సాపూర్

మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో, నిర్మిస్తున్న మార్కండేయ మహర్షి ఆలయ నిర్మాణానికి గురువారం భూమి పూజ నిర్వహించారు. తోగుట ఆశ్రమ పీఠాధిపతి శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి వారు నిర్ణయించిన ముహూర్తం ప్రకారం పద్మశాలి సంఘం సభ్యులు మార్కండేయ మహర్షి స్వామి వారి ఆలయ నిర్మాణ నికి భూమి పూజ చేయగా ముఖ్య అతిథిగా పద్మ శాలి సంఘం జిల్లా అధ్యక్షులు మ్యకల జైరాములు దంపతులు హాజరై భూమి పూజ చేసి పరులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాముల రమేష్ ,కందిప్రభాకర్,వినోద్.మద్దెల గోపాల్, ఎంపీటీసీ అంజనేయులు గౌడ్,శేకగౌడ్,సత్యగౌడ్ ,ఉపసర్పంచ్ అశోక్ గౌడ్ , ఎర్ల శేకర్ ,బొందిలి శేకర్, వెంకటయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ కమిటీ అందరి బాధ్యత



నవతెలంగాణ-కొల్చారం : బాలల పరిరక్షణ కమిటీ అందరి బాధ్యత అని కొల్చారం గ్రామ సర్పంచ్, బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ కరెంటు ఉమా రాజా గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రం కొల్చారం గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్‌గా గ్రామ సర్పంచ్ కరెంటు ఉమా, కన్వీనర్‌గా అంగన్వాడి టీచర్ మేఘమాల, సభ్యులుగా సంగీత, స్వరూప, వాణి, శివయ్య తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సభ్యులను ఉద్దేశించి కమిటీ చైర్మన్ ఉమా మాట్లాడారు. 18 సంవత్సరాల లోపు బాల బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను నివారించేందుకు కమిటీ ప్రధానంగా పనిచేస్తుందన్నారు. ప్రధానంగా బాలలు పొందాల్సిన హక్కులు జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, భాగ్య స్వామ్యపు హక్కు, అభివృద్ధి చెందే హక్కులు బాల బాలికలకు ముఖ్యమైనవని గుర్తు చేశారు. కమిటీ ఉద్దేశం బాల కార్మికులు, బాల్యవివాహాలు, బాలల అక్రమ రవాణా, శారీరక మానసిక వేధింపులు, బాలలతో భిక్షాటన, బాలికల పట్ల వివక్ష, లైంగిక వేధింపులు జరగకుండా కమిటీ సభ్యులందరూ సమన్వయంతో పనిచేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బాల బాలికల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలకు నట్టల మందులు తప్పనిసరి

- జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ విజయ్ శేఖర్ రెడ్డి



నవతెలంగాణ-కౌడిపల్లి

గొర్రెలు, మేకలలో నట్టల నివారణకు జీవాల పెంపకందారులు తప్పనిసరిగా మందులు త్రాగించా లని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ విజయ శేఖర్ రెడ్డి అన్నారు. కౌడిపల్లి మండలంలోని రాయిలపూర్, రాజీపేట్, ఎల్మకన్న గ్రామంలో గురువారం నట్టల నివారణకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. గొర్రెలు, మేకలకు నట్టల నివారణకు ముందస్తుగా మందులు త్రాగిస్తున్న కార్యక్రమాన్ని జిల్లా పశువైద్యాధికారి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన జీవాలకు త్రాగించే మందు మోతాదు, రిజిష్టర్‌లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నట్టల నివారణ మందులు పంపిణీ ఈ సారి కాస్త ఆలస్యం అయినప్పటికీ రైతులు అందరూ కూడా తమ సిబ్బందికి సహరించాలని కోరారు. నట్టల నివారణ మందులు త్రాగించడం వలన జీవాలలో కడుపులోని నట్టలు, లివర్, ఊపిరితిత్తులలోగల ఇన్ఫెక్షన్‌లు తొలగి ఆరోగ్యకరంగా ఉండి జీవాలు తొందరగా ఎదుగుతాయన్నారు. పునరుత్పత్తి సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 28వ తేది వరకు కొనసాగుతుందన్నారు. కావున జీవాల పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు జెవిఓ కృష్ణ కుమార్, ఎల్ఎస్ఏ వీరారెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్య, జీవాల పెంపకందారులు తదితరులు పాల్గొన్నారు

ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్

నవతెలంగాణ-రేగోడు : మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ సత్యనారాయణ హెచ్చరించారు. గురువారం సాయంత్రం మండలంలోని తాటిపల్లి చౌరస్తా వద్ద రేగోడు పోలీసులు ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ వాహనాదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు దొరికితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ముగ్గురిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

కేసీఆర్ కప్ బహుమతి అందజేతకు మంత్రికి ఆహ్వానం



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల సర్పంచుల పోరం అధ్యక్షులు రాచర్ల నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్‌కు చేరుకున్నది. ఫైనల్ మ్యాచ్‌లో శుక్రవారం ఉదయం 10 గంటలకు జగదేవపూర్, ఐ ఉప్పల్ జట్లు తలపడనున్నాయి. ఇందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.50 వేలు, రెండో బహుమతి రూ.25 వేలు అందజేస్తారు. బహుమతి అందజేతకు రావాల్సిందిగా గురువారం రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు కు ఆహ్వాన పత్రం అందజేశారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. అలాగే పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి గారు రెడ్డి గారు ఎఫ్ డి సి చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి గారు జడ్పీ చైర్మన్ రోజారాధాకృష్ణశర్మ గారిని కలిసి ఆహ్వాన పత్రిక అందించారు.

ముగిసిన ఉమా మహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో గల ఉమా మహేశ్వర స్వామి పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలు స్వామివారి ఏకాంత సేవతో ముగిసింది. గురువారం సాయంత్రం అభిషేకం, చక్రతీర్థము, దీపోత్సవము, క్షేత్ర బలి, పూర్ణాహుతి కార్యక్రమాలు ఆలయ పూజారి గుండంభట్ల నరసింహ శర్మ అధ్వర్యంలో అంత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, ఆలయ చైర్మెన్ బల్లి శ్రీనివాస్ గుప్త, ఎంపిటీసి గోలి నరేందర్, ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, ఆలయ డైరెక్టర్లు మహేందర్ రెడ్డి,దుద్దెడ నర్సింలు గౌడ్, చేబర్తి లక్ష్మణ్,లింగని రాములు,మాజీ చైర్మన్ ఎం. బాల్ రెడ్డి, గుడాల అశోక్,బల్లి నాగరాజు,సుదర్శన్ గౌడ్, రాముగౌడ్, అంజనేయులు, వెంకటేష్, నాయకులు మీసాల శ్రీనివాస్ రెడ్డి, మోహన్ పంతులు, బల్లి నాగరాజు,కె.శ్రీనివాస్ రెడ్డి, యాదవరెడ్డి ,గోవర్ధన్ రెడ్డి, రుక్మారెడ్డి, సుదర్శన్ గౌడ్, రాముగౌడ్, కుమ్మరి కనకయ్య, ఆర్.నాగరాజు, లింగని నాగరాజు, అంజనేయులు, వెంకట్, తిరుపతి, లక్ష్మణ్, తదితరులున్నారు.

చివరి దశలో గజ్వేల్ రింగ్ రోడ్ పనులు

- రైల్వే శాఖ అధికారులు స్పందిస్తే పనులు పూర్తి
- నేషనల్ హైవే తరహాలో నిర్మాణం
- రూ.230 కోట్ల కేటాయింపుతో 24 కిలోమీటర్లు రింగ్ రోడ్డు
- జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టితో పనులు వేగవంతం





నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు పనులు చివరి దశలోకి వచ్చాయి. మొత్తం 24 కిలోమీటర్లు రింగ్ రోడ్డు పనులగాను 22 కిలోమీటర్లు రింగ్ రోడ్డు పూర్తి కావొస్తుంది. కేవలం గజ్వేల్ మండలం జాలిగామ, ధర్మారెడ్డి పల్లి గ్రామాల మధ్య ఉన్న రైల్వే ట్రాక్ వద్ద కిలోమీటర్ నర పైగా పనులు చేయవలసింది. ఆ పనులను రైల్వే శాఖ అధికారులు పూర్తి చేస్తే రింగ్ రోడ్డు పూర్తి అందుబాటులోకి వస్తుంది. కానీ రైల్వే శాఖ అధికారులు స్పందించినట్లు కనిపించడం లేదు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ నెల రోజుల్లోనే రెండు మూడుసార్లు గజ్వేల్ రింగ్ రోడ్డు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగవంతం చేసేలా అధికారులపై ఒత్తిడి చేస్తున్నారు. రైల్వే శాఖ అధికారులతో కూడా కలెక్టర్ పలుసార్లు మాట్లాడారు. రైల్వే శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. రైల్వే శాఖ అధికారుల మూలంగానే మార్చి చివరిలోగా ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో రైల్వే శాఖ ఆటంకాలు కలిగిస్తుంది. రైల్వే బ్రిడ్జి పెండింగ్ ఉండడం వల్ల ఈ ట్రాక్ పైనుంచి బ్రిడ్జి నిర్మించి దాని మీదుగా వాహనాలు వెళ్లేలా పనులు చేపట్టాలి. కానీ అధికారులు పనులు పూర్తి చేయకుండానే అర్ధాంతంగా నిలిపి వేశారు. దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు స్పందించి చర్యలు చేపడితే కనీసం ఏప్రిల్ చివరివారంలో గా గజ్వేల్ రింగ్ రోడ్డు ప్రారంభానికి నోచుకునే అవకాశం ఉంది. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు కొత్త హంగులను రూపుదిద్దుకుంటుంది. ఏడు కిలోమీటర్ల పొడవునా నేషనల్ హైవే మాదిరిగా ఆరు లైన్లుగా విస్తరించారు భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నాను ఈ ప్రాంతంలో వ్యాపార వాణిజ్య రంగాల అభివృద్ధికి మైలురాయిగా మారనున్న ఈ రింగ్ రోడ్డు నిర్మాణానికి రూ 230 కోట్ల నిధులను మంజూరు చేసి మొత్తం 24 కిలోమీటర్ల రింగ్ రోడ్డును పూర్తి చేసేందుకు కసరత్తు జరుగుతుంది. ఇప్పటివరకు 22 కిలోమీటర్ల రింగ్ రోడ్డు పూర్తయింది. 15 కిలోమీటర్ల రోడ్డును నాలుగు లైన్లుగా విస్తరించి మిగతా తొమ్మిది కిలోమీటర్ల రోడ్డును ఆరు లైన్లుగా విస్తరించినందుకు కసరత్తు జరుగుతుంది.. 2016 పనులు ప్రారంభమైన ఈ రింగురోడుకు అనేక అడ్డంకులు అధిగమించి పనులను చివరి దశకు తీసుకొచ్చారు. గత సంవత్సర కాలంగా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని చెప్పాలి. ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు మంత్రి హరీష్ రావు రింగ్ రోడ్డు నిర్మాణ పనులు ఎప్పటికప్పుడు ఆరాధిస్తున్నారు. గతంలోనే రూ 220 కోట్లతో పనులు జరిగాయి. అందులో సగం పైగా నిధులను వెచ్చించినప్పటికీ పాత పనులు పూర్తి రద్దుచేసి రూ 118 కోట్ల రూపాయలతో కొత్త టెండర్ను తిరిగి ప్రారంభించారు. ఇందులో ప్రధానంగా రిమ్మనగూడ వద్ద జగదేవ్పూర్ రోడ్డు వైపున బీజీలకు అప్రోచ్ రోడ్లతో పూర్తి చేయడానికి నిర్ణయించారు అంతేకాకుండా 22 కిలోమీటర్ల రోడ్డుపై మరో లేయర్ బీటీ వేశారు. అంతే కాకుండా రింగ్ రోడ్ పైన బయ్యారం, క్యాసారం గ్రామానికి వెళ్లే మార్గాల వద్ద నిర్మించుకున్న అండర్ పాస్ లు క్యాసారం వాగు వద్ద బరి చెరువు వద్ద నిర్మించుకున్న బ్రిడ్జిలకు అధికారులు స్వల్ప మార్పులు చేసి పనులు పూర్తి చేశారు.

రెండు చోట్ల రింగ్ రోడ్డుకు జాతీయ హంగులు

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్ లో భాగంగా సుమారు తొమ్మిది కిలోమీటర్ల మేరా రోడ్డుకు ప్రజ్ఞాపూర్, రిమ్మన గూడ వద్ద భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రింగ్ రోడ్డు రాజీ వ్ రహదారిలో అంతర్భాగం కాబోతుంది. కుడివైపు ఉండే రింగ్ రోడ్డు 7 కిలోమీటర్ల పొడవు అంటే ప్రజ్ఞాపూర్ లోని పాతూర్ జంక్షన్ నుంచి జగదేవ్పూర్ రోడ్డు, రిమ్మనగూడ గ్రామాల మీదుగా వెళ్లే రోడ్డు రాజీ వ్ రహదారుల్లో విలీనం చేయనున్నారు. అంతేకాకుండా రోడ్డుకి ఇరువైపులా 6 వరుసలుగా విస్తరిస్తున్నారు. ఈ లెక్కన రింగ్ రోడ్డు 7 కిలోమీటర్ల పరిధిలో 150 అడుగుల వెడల్పుతో రోడ్డునిర్మాణం చేపట్టారు. మిగిలిన రోడ్డు 100 అడుగుల మేర నిర్మాణం జరుగుతుంది. మొత్తానికి గజ్వేల్ రింగ్ రోడ్ అదనపు హంగులతో ముందుకు వెళుతుంది. ప్రజ్ఞాపూర్ నుంచి వాహనాలు ఎక్కి దిగే చోట నిర్మించిన జంక్షన్ కొత్త రూపు తలపిస్తుంది. ఈ జంక్షన్లో విదేశీ జాతి పూల మొక్కలను ప్రత్యేకంగా తెప్పించి నాటారు. ఇటీవల ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా రింగ్ రోడ్డు చుట్టూ పూర్తయిన చోట మొక్కలు నాటారు. అంతే కాకుండా ఇదే ప్రాంతంలో ఉన్న మల్లన్న సాగర్ ప్రాజెక్టు వెళ్లేందుకు జాతీయ రహదారి అనుకోని రిమ్మనగూడ నుండి బురుగుపల్లి మీదుగా మల్లన్న సాగర్ ప్రాజెక్టు వరకు పర్యటకుల కోసం నాలుగు లైన్ల రోడ్డును ప్రతిపాదించినట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా గజ్వేల్ రింగ్ రోడ్డు పూర్తయి ప్రారంభమైతే గజ్వేల్ పట్టణానికి పూర్తిస్థాయిలో ట్రాఫిక్ తగ్గే అవకాశం ఉంది.

ప్రజలకు ఆనందభాష్పాలు వస్తుంటే.. ప్రతిపక్షాలకు కన్నీళ్లొస్తున్నాయి

- 25 పని దినాలలో 50 లక్షల మందికి కంటి వెలుగులో పరీక్షలు
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు





నవతెలంగాణ - సిద్దిపేట

'వైద్యులను వార్డుల్లోకి, గ్రామాల్లోకి పంపించి కంటి పరీక్షలు చేస్తుంటే, సీఎం కేసీఆర్‌ను ప్రజలు తమ పెద్ద కొడుకుగా భావిస్తున్నారు. కంటి వెలుగు పథకం ప్రజలకు ఆనందభాష్పాలను ఇస్తుంటే.. ప్రతిపక్షాలకు కన్నీళ్లు వస్తున్నాయి' అని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఖమ్మంలో సీఎం కేసీఆర్ కంటి వెలుగు-2 పథకాన్ని ప్రారంభించి నేటికీ 25 పని దినాల లో రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల మందిని పరీక్షించిన సందర్భంగా, పట్టణంలోని 26వ వార్డులో కంటి వెలుగు కేంద్రాన్ని మంత్రి పరిశీలించి, తాను కంటి పరీక్షలను చేయించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అంటారని, కంటి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో కంటి వెలుగు అనే మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఏ అసోసియేషన్ వారు అడిగిన వారి వద్దకే వెళ్లి అక్కడ కంటి పరీక్షలను తమ బృందాలు పరిశీలిస్తున్నాయని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి తెలంగాణలో పని చేస్తున్న వారికి కూడా కంటి పరీక్షలు చేసి కళ్లద్దాలు ఇస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 50 లక్షల మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఢిల్లీ, పంజాబ్ సీఎంలు కంటి వెలుగు పథకాన్ని పరిశీలించి బాగుందని చెప్పారని తెలిపారు. ప్రపంచంలోనే ఐ స్క్రీనింగ్ చేసిన రాష్ట్రాలలో తెలంగాణ చరిత్రలో నిలుస్తుందన్నారు. సంగారెడ్డి జిల్లా సుల్తాన్పూర్ మెడికల్ ఎక్విప్మెంట్ పార్క్‌లో తయారు చేసిన కళ్లద్దాలను ప్రభుత్వం పంపిణీ చేస్తోందని తెలిపారు. సమావేశంలో సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ నెంబర్ సాయిరాం, కౌన్సిలర్లు ప్రవీణ్, నాగరాజు, సాయి, జిల్లా వైద్య అధికారి కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ భారత దేశ ధాన్యగారం తెలంగాణ

నవతెలంగాణ-సిద్దిపేట

దక్షిణ భారత దేశ ధాన్యగారంగా తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ తీర్చిదిద్దారని, దేశంలో వ్యవసాయం వృద్ధి రేటు 4 శాతం ఉంటే, కేవలం తెలంగాణ రాష్ట్రంలో 7.8 శాతం ఉన్నదని, అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్‌గా నిలిచిందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పత్తి మార్కెట్ యార్డులో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్ రెడ్డితో కలిసి గురువారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు వచ్చాక పొద్దు తిరుగుడు పువ్వు సాగు పెరిగిందన్నారు. ఈసారి 6,200 ఎకరాల్లో రైతులు పొద్దు తిరుగుడు సాగు చేశారన్నారు. పొద్దు తిరుగుడు పువ్వు కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం ప్రారంభించాలని రైతుల కోరిక మేరకు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డిల నిర్ణయంతో ఈ కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలో మొదటి పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రం సిద్దిపేటలో ప్రారంభమైందని, రూ.6400 మద్దతు ధరతో ప్రభుత్వానికి అమ్మితే రైతులకు ఉపయోగకరమని పేర్కొన్నారు. జిల్లాలో 60 మెట్రిక్ టన్నుల పొద్దు తిరుగుడు పంట పండుతుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసినట్లు తెలిపారు. జిల్లాలో 6 వేల మంది రైతులు పొద్దు తిరుగుడు సాగు చేసినట్లు తెలిపారు. సమైక్య రాష్ట్రంలో యాసంగిలో 10 లక్షలు ఎకరాలు సాగు అయ్యేది కాదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత యాసంగిలో 53 లక్షల ఎకరాల వరి సాగు అవుతుందని తెలిపారు. ఆనాడు తెలంగాణలో పని దొరకక ఉండేవారని, ఇవాళ ఇతర రాష్ట్రాల ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో నీళ్లు ఫుల్, కరెంటు ఫుల్, చేపలు ఫుల్, పంటలు ఫుల్.. మొత్తంగా తెలంగాణ పవర్ ఫుల్ అని అన్నారు. మడుటెండలలో చెరువులు, చెక్ డ్యాములు, వాగులు నిండుగా నీళ్లతో ఉన్నాయని తెలిపారు. అన్నివర్గాల ప్రజలకు పని లభిస్తుందని మంత్రి ధీమాగా చెప్పారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామచంద్ర రావు, డైరెక్టర్ శ్రీను, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక ఎమ్మెల్యేవి రాయలసీమ గుండాగిరి రాజకీయాలు

- చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక

'గెలిచిన రెండేళ్ల నుంచి కేంద్రం నుంచి ఒక్క రూపాయైనా తెచ్చిన దాఖలాలు ఉన్నాయా? కనీసం మోరీ మీద స్లాబ్ అయినా పోసావా? అభివృద్ధి చేస్తున్నానని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే రఘునందన్ రావు వీటికి సమాధానం చెప్పాలి' అని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి డిమాండ్ చేశారు. బస్టాండ్ ప్రారంభోత్సవానికి దుబ్బాక వచ్చిన రాష్ట్ర మంత్రులపై దుబ్బాక ఎమ్మెల్యే రాయలసీమ గుండాగిరి రాజకీయాలు చేశారన్నారు. చదువుకున్న వకీల్ సాబ్‌వి మీకున్న కనీస విజ్ఞత ఇదేనా' అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గురువారం దుబ్బాక పురపాలక సంఘ కార్యాలయం ఎదుట విలేకరులతో ఆమె మాట్లాడారు. కేంద్రం నుండి నిధులు తెచ్చి దుబ్బాకను అభివృద్ధి చేస్తానన్న రఘునందన్ రావు ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నేటి వరకు ఒక్క రూపాయి తెచ్చిన సందర్భం ఉందా అని ప్రశ్నించారు. పూటకో అబద్దమాడుతూ కాలం వెల్లదీస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు దుబ్బాక ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ, సహకారంతోనే దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో దుబ్బాక గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ఆమె స్పష్టం చేశారు. వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్, కౌన్సిలర్లు దేవుని లలిత, దుబ్బాక బాలకృష్ణ గౌడ్,ఆస యాదగిరి,కూరపాటి బంగారయ్య,కో ఆప్షన్ సభ్యుడు ఆస స్వామి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి,పల్లె రామస్వామి గౌడ్,నందాల శ్రీకాంత్, పడాల నరేష్,దొమ్మాట భూపాల్,గోనెపల్లి సంజీవరెడ్డి, పలువురున్నారు.

నిధుల దుర్వినియోగంపై స్పందన ఏది?



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలం మునిగడప గ్రామ పంచాయతీలో అవినీతిపై స్పందించాలని గురువారం బీజేవైఎం మండల అధ్యక్షుడు గుబ్బం శ్రీధర్ ఎంపీఓ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునిగడప గ్రామంలో జరిగిన అవినీతిపై జిల్లా అధికారులకు వినతిపత్రం అందించగా డీఎల్పీఓ వేదవతీ జనవరి 11 తారీకు గ్రామపంచాయతీ సందర్శించి రికార్డులను స్వాధీన పరచుకున్నారు. 42 రోజులు గడుస్తున్న చర్యలు కరువయ్యాయి .అలాగే 40 రోజుల క్రితం పంచాయతీ కార్యదర్శి తిరుపతి కి ఆర్టీఐ ఆక్ట్ ద్వారా గ్రామస్తులు, బీజవైయం మండల అధ్యక్షులు గుర్రం శ్రీధర్ రికార్డుల ప్రతులు కోరగా స్పందన కరువైందన్నారు. గ్రామ పంచయతీని రక్షించాల్సిన సర్పంచ్, కార్యదర్శి అవినీతికి పాల్పడుతున్నా అధికారులు స్పందించకపోవడం ఏంటని వాపోయారు. పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.ం

వధువు వివాహానికి పుస్తెమట్టెల అందజేత



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన బత్తిని విజయలక్ష్మి కుమార్ దంపతుల కుమార్తె వివాహానికి సర్పంచ్ చంద్రశేఖర్ గుప్తా తన సొంత ఖర్చులతో పుస్తె మట్టెలు అందజేశారు. రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు భిక్షపతి,కొండపోచమ్మ డైరెక్టర్ జనకిరాములు, మాజీ ఉప సర్పంచ్ స్వామి,నాయకులు దొడ్డి మల్లేష్, ఆంజనేయులు, సాయిలు,గ్రామ బిఆరెస్ పార్టీ అధ్యక్షుడు నర్సోళ్ల స్వామి తదితరులు ఉన్నారు.

పెరటికోళ్ల పెంపకంతో ఆర్థికాభివృద్ధి



నవతెలంగాణ-మర్కుక్

పెరటికోళ్ల పెంపకం గ్రామీణ ప్రాంత ప్రజల స్వయం ఉపాధి కల్పనకు, ఆర్థికాభివృద్ధికి ఎంతో దోహద పడుతుందని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన మర్కుక్ పశువైద్యశాల వద్ద పెరటికోళ్ల పెంపకానికి సంబంధించిన మండలానికి 72 యూనిట్లు, 1585 కోడి పిల్లలు రాగా, ఒక్కొక్క యూనిట్ కు 25 కోడి పిల్లలను సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ఎంపిటీసీ సాయిరెడ్డి చైతన్య శంకర్ రెడ్డితో కలసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకంపై తగిన జాగ్రత్తలు, సూచనలు పశువైద్య అధికారులు చేయాలన్నారు. రెండు నెలల్లోపే దాదాపు 2 కిలోల వరకు బరువు పెరిగే పెరటికోళ్లు మంచి ఆదాయం వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి.ఎం.రమేశ్, విఎల్వో మధుర, లబ్దిదారులు తదితరులున్నారు

కంటి చూపును పదిలంగా కాపాడుకుందాం



నవతెలంగాణ-దుబ్బాక

నేత్ర సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ తమ కంటి చూపును పదిలంగా కాపాడుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి కోరారు. ఆకుకూరలు, పండ్లతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా కళ్ల సమస్యలు దరిచేరకుండా నివారించొచ్చన్నారు. గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని 15వ వార్డు దిశ పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్, వార్డు కౌన్సిలర్ పల్లె మీనా రామస్వామి గౌడ్‌తో కలిసి ప్రారంభించారు వార్డు కౌన్సిలర్ పల్లె మీనా,పలువురు కంటి పరీక్షలు చేయించుకున్నారు మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో ఇటీవలే హఠాత్తుగా తుర్కపల్లి నర్సింహులు మృతి చెందిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నాచారం డైరెక్టర్ బుద్ధ నాగరాజు గురువారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. వారి కుటుంబానికి సన్నబియ్యం, నూనే క్యాన్ అందజేశారు. కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మచ్చ గణేష్, నాయకులు గడ్డం కనకయ్య, మచ్చ చంద్రయ్య, మచ్చ నర్సయ్య, పంగిడి యాదయ్య , దార మైసయ్య యువనాయకులు బాబు, తుర్కపల్లి నాగరాజు, పాల్గొన్నారు

ఘనంగా గాడ్గేబాబా జయంతి



నవతెలంగాణ-జగదేవ్‌పూర్

జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో గల చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద గురువారం మండల రజక సంఘం ఆధ్వర్యంలో గాడ్గే బాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా అధ్యక్షుడు ఎల్లేశ్ ఎంపిపి బాలేశం గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ పితామహుడు సంత్ గాడ్గేబాబా జీవితం దేశానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్ర లోని అమరావతి జిల్లాలోని షేన్ గావ్ అనే కు గ్రామంలో నిరుపేద రజక కుటుంబంలో జన్మించిన సంత్ గాడ్గేబాబా తన జీవితాన్ని దేశ సేవకు అంకితం చేశారన్నారు. గాడ్గేబాబా చేసిన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఆయన పేరిట స్వచ్ఛ భారత్ అవార్డులను ప్రకటించడమే కాకుండా తపాల బిల్లను విడుదల చేసిందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు, వార్డ్ సభ్యులు బుద్ధ చిన్న సత్యం, మండల రజక సంఘం గౌరవాధ్యక్షుడు నర్సింలు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, యాదగిరి, వెంకటయ్య, కోశాధికారి ఆర్ బాల్ నర్సయ్య, రజక సంఘం నాయకులు ,కనకయ్య, నర్సింలు, పాండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులను పరిశీలించిన కౌన్సిలర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మున్సిపల్ రెండో వార్డులో ఎల్ఐసీ బిల్డింగ్ వెనకాల నడుస్తున్న డ్రైనేజీ పనులను గురువారం హుస్నాబాద్ మున్సిపల్ రెండో వార్డ్ కౌన్సిలర్ బోజు రమాదేవి రవీందర్ పరిశీలించారు. నాణ్యత లోపాలు లేకుండా కంకర, ఇసుక సిమెంట్ తగి నంత కలపాలని సూచించారు. రెండో వార్డులో సమస్యల పరిష్కారం కోసం నిత్యం కృషి చేస్తున్నామని తెలిపారు.

మగ్దుంపూర్‌లో నట్టల నివారణ కార్యక్రమం



నవతెలంగాణ-నంగునూరు

మూగజీవాల సంరక్షణ కోసం ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందని కురుమ సంఘం మండల అధ్యక్షులు, ఎంపీటీసీ బెదురు తిరుపతిలు తెలిపారు. నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామంలో నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా గొర్ల దొడ్డ వద్ద గొర్రె పిల్లలకు నట్టల నివారణ టీకా, మందులు వేశారు.వానకాలం ముందే ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ రాంరెడ్డి, జిల్లా కురుమ సంఘం నాయకులు వాసర యాదమల్లు, జెల్ల పోచయ్య ,బండారి రవి ,జాప నర్సయ్య, నర్సింలు,భీరయ్య, రాజు, వెటర్నరీ సిబ్బంది ఓరిగంటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఆరెకుల సంక్షేమ సంఘం



నవతెలంగాణ కొండపాక

సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ను దుద్దెడ ఆరెకుల సంక్షేమ సంఘం ప్రతినిధులు గురువారం కలిశారు. దుద్దెడ శివారులోని తొగుట రోడ్డు సమీపంలో శివాజీ విగ్రహ ఏర్పాటు కోసం గ్రామపంచాయతీ అనుమతి ఇచ్చిందని ఈ విషయంలో సహకారం అందించాలని కోరారు. కలెక్టర్‌ను కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బుద్దుడ ఎంపీటీసీ బాలాజీ వెంకటరమణ తదితరులు ఉన్నారు.

నూతన ఐపీఎస్ వెంకటనర్సింహారెడ్డి కుటుంబానికి మంత్రి హరీశ్‌రావు పరామర్శ



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో ఐపీఎస్‌కు నూతనంగా ఎంపికైన వెంకటనరసింహారెడ్డి తల్లి జానాబాయి రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు గురువారం ఉదయం వాయన కుటుంబాన్ని పరామర్శించారు. రాష్ట్ర ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి ,స్థానిక సర్పంచ్ లక్ష్మీ శ్రీనివాస రెడ్డి,జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఎంపీపీ బాలేశం గౌడ్, పిఏసీఎస్ చైర్మెన్ ఇంద్రసేనరెడ్డి,గజ్వేల్ మార్కెట్ వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి , కొండ పోచమ్మ చైర్మన్ జంబుల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాసరెడ్డి, కో ఆప్షన్ ఇక్బాల్, కొండ పోచమ్మ డైరెక్టర్ కుమ్మరి కనకయ్య, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్,మండల అధ్యక్షులు కావ్య దర్గయ్య, ఉపసర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు బింగి మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజ్ , జిల్లా యూత్ వింగ్ నాయకులు సంతోష్ రెడ్డి, సర్పంచులు యాదవ రెడ్డి, బిక్షపతి, రాజేశ్వరి రవి, వార్డు సభ్యులు బుద్ధ సత్యం, మచ్చ గణేష్ ,కొంపల్లి మహేష్, మండల అధికార ప్రతినిధి చెక్కల పరమేశ్వర్, బీఆర్ ఎస్వీ మండల అధ్యక్షులు బాలకృష్ణ, యూత్ అధ్యక్షులు రాజు, టిఆర్ఎస్ నాయకులు బాలరాజు, హరిప్రసన్న రెడ్డి, శివాజీ యూత్ సభ్యులూ, సోషల్ మీడియా కన్వీనర్లు సామల బాలరాజు కళ్యాణ్ కిషోర్ చెక్కల బాలు పాల్గొన్నారు.

పేదింటి ఆడ బిడ్డ పెండ్లికి పుస్తె మట్టెల అందజేత



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణంలోని పేదకుటుంబానికి చెందిన రాచకొండ బాలమణి, చంద్రయ్య కూతురు రమ్య పెండ్లికి రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం పుస్తె మట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా రజక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బండమీది కర్ణాకర్, జగదేవ్ పూర్ మండల అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేశ్ మాట్లాడుతూ పేద కుటుంబాలను ఆదుకోవడంలో రజక సంఘం ఎప్పుడూ ముందుంటుందన్నారు. నిరుపేద కుటుంబాలకు సేవ చేయడంలోనే ఆత్మ సంతృప్తి ఉంటుందని తెలిపారు. నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షుడు తుమ్మలపల్లి సంజీవులు, ప్రధాన కార్యదర్శి బస్వరాజు యాదగిరి,దొమ్మాట మాజీ సర్పంచ్ నడిమింటి శ్రీనివాస్, నాయకులు రాచకొండ శ్రీనివాస్, గుడ్ల చంద్రం, తుమ్మలపల్లి బాలయ్య, యాదగిరి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ కంటి చూపే లక్ష్యం


- ఆరో వార్డు కౌన్సిలర్ బబ్బూరి రజిత గౌడ్



నవతెలంగాణ -గజ్వేల్

ప్రతి ఒక్కరికీ కంటి చూపే ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఆరో వార్డు కౌన్సిలర్ బబ్బూరి రజిత గౌడ్ అన్నారు. గురువారం ఆరో వార్డులో వెంకట సాయిఐటి భవనంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి సమస్యలను ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమంలో పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలు ప్రత్యేక దృష్టిలో మున్సిపల్ అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయడమే తమ లక్ష్యమన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా గజ్వేల్ మున్సిపల్ అభివృద్ధిని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత గజ్వేల్ మున్సిపల్ అన్ని రంగాల అభివృద్ధి ల మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఆరో వార్డులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ వంతు సహకారం అందిస్తున్నట్లు ఆమె చెప్పారు. అవసరం ఉన్నవాళ్ళకు కంటి అద్దాలు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, వార్డు ప్రజలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ ప్రాక్టికల్స్



నవతెలంగాణ-దుబ్బాక

సిద్దిపేట జిల్లాలో మూడు దఫాలుగా కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రస్తుతం ప్రశాంతంగా కొనసాగుతున్నాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సూర్యప్రకాష్ అన్నారు. గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు. ఒకేషనల్, జనరల్ కోర్సులకు సంబంధించి జరుగుతున్న ప్రాక్టికల్ పరీక్షల తీరును పరిశీలించారు. చివరి విడత ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల 26 నుంచి మార్చి 2వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. అనంతరం వార్షిక పరీక్షలు మార్చి 15 నుంచి ప్రారంభమవుతాయని, వాటికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని వెల్లడించారు. కళాశాల పరీక్షల వివరాలు, వాటికి సంబంధించిన పత్రాలు, రికార్డులను ప్రిన్సిపల్ పి.లక్ష్మీనారాయణ డీఈవోకు చూపించారు.

మర్కుక్ నూతన ఆర్ఐగా హరీశ్



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ నూతన ఆర్ఐగా హరీశ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. మర్కుక్ తహసీల్దారు కార్యాలయంలో ఆర్ఐగా విధులు నిర్వహించిన బాలకృష్ణ కొండపాకకు బదిలీపై వెళ్లారు. కొండపాక తహసీల్దారు కార్యాలయంలో ఆర్ఐగా విధులు నిర్వహించిన హరీశ్ బదిలీపై మర్కుక్ వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పరిధిలో రెవెన్యూ గ్రామాలలోని సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామన్నారు.

ఏవిన్‌రెడ్డి నామినేషన్‌కు హైదరాబాద్ తరలిన నాయకులు



నవతెలంగాణ-సంగారెడ్డి

తపస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవిన్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి సంగారెడ్డి నుంచి తపస్ కార్యకర్తలు తరలి వెళ్లారు. హైదరాబాద్‌లోని నిజాం కాలేజ్ గ్రౌండ్‌లో బహిరంగ సభ తర్వాత భారీ ర్యాలీగా జిహెచ్‌ఎంసి కార్యాలయానికి వెళ్లి నామినేషన్ వేయడం జరుగుతూందన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా నుంచి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు దత్తాత్రి రాష్ట్ర బాధ్యులు భాస్కర్, దేశ్, బస్వరాజ్, నరసింహారెడ్డి, గోపాల్ శివలింగం కృష్ణ తుక్కప్ప రాములు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనమివ్వాలి



నవతెలంగాణ-గుమ్మడిదల

కాంట్రాక్ట్ కార్మికులకు రూ.26వేల కనీస వేతనాన్ని తక్షణమే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు శ్రీధర్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మార్చి 6న నిర్వహించ తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామిక వాడలో గురువారం కాంట్రాక్ట్ కార్మికులతో సంతకల సేకరణ చేశారు. అనంతరం శ్రీధర్‌రావు మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. సీఐటీయూ నాయకులు నరసింహ గౌడ్, వెంకటేష్, రాజు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

వీరశైవ లింగాయత్‌లకు ఎమ్మెల్సీ స్థానాలను కేటాయించాలి



నవతెలంగాణ-సదాశివపేట

రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన వీరశైవ లింగాయతులకు ఎమ్మెల్సీ స్థానాలను కేటాయించాలని వీరశైవ లింగాయత్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిమిశెట్టి జయప్రకాష్ సీఎం కేసీఆర్‌ను గురువారం ఓ ప్రకటన ద్వారా కోరారు. రాష్ట్రంలో సుమారు 25 అసెంబ్లీ స్థానాల్లో మరియు 2 పార్లమెంటు మెజార్టీ స్థానంలో ఉన్న వీరశైవ లింగాయతులకు సుమారు 5 అసెంబ్లీ స్థానాలు మరియు రెండు పార్లమెంటు స్థానాలను కేటాయించాలన్నారు. ఈ విషయమై జహీరాబాద్ ఎంపీ, రాష్ట్ర వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ చైర్మెన్ బీ.బీ పాటిల్ ఆధ్వర్యంలో త్వరలోనే అన్ని జిల్లా అధ్యక్షులు మరియు సమాజం పెద్దలు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసి ఎమ్మెల్సీ స్థానాలను కేటాయింపు గురించి విజ్ఞప్తి చేస్తామన్నారు.

ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలో నివసించే కృష్ణ ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత నెలలో కృష్ణ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. ఆటో యూనియన్ అసోసియేషన్ సభ్యుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి .. కృష్ణకు అండగా నిలిచారు. అసోసియేషన్ సభ్యులతో కలిసి రూ.13వేలు పోగుచేసి కృష్ణకు గురువారం అందించారు. ఈ సందర్భంగా వి.వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. యూనియన్ సభ్యుల్లో ఎవరికైనా ఇబ్బందులు తలెత్తినప్పుడు అండగా నిలిచి ఆదుకోవడం మానవత్వం అన్నారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి భరోసా కల్పించాలన్నారు. ఆటో డ్రైవర్ కృష్ణ కుటుంబానికి అండగా నిలిచిన అసోసియేషన్ సభ్యులకు, కార్మికులకు ఈ సందర్భంగా వరప్రసాద్రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. స్థానిక నాయకులు తిరుపతి, నాగిరెడ్డి, జంగిరెడ్డి, శ్రీను, అశోక్ రెడ్డి, మధు, రాకేష్, అనిల్, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

జీవాలకు నట్టల నివారణ మందులు..



నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్ మండలంలోని బొక్కస్గావ్ గ్రామంలో గొర్రెల, మేకల పెంపకందారులకు ఉచిత నట్టల మందు పంపిణీ సర్పంచ్ తో కలిసి ఎంపీపీ జార మైపాల్ రెడ్డి గురువారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గొల్ల కురుమల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎల్లవేళలా కృషి చేస్తున్నారన్నారు. జీవాలు ఉన్న ప్రతీ ఒక్కరూ నట్టల నివారణ మందులు వేయించాలన్నారు. సర్పంచ్ విజయ్ కుమార్, వెటర్నరీ సిబ్బంది, గొర్రె మేకల పెంపకదారులు పాల్గొన్నారు.

కానుకుంట పాఠశాలను సందర్శించిన ప్రజా ప్రతినిధులు



నవతెలంగాణ-జిన్నారం

తరగతి గదుల నిర్మాణాలకు సంబంధించి బిల్లులు రాలేదని.. గుమ్మడిదల మండలం కానుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదులకు బుధవారం రోజున కాంట్రాక్టర్ తాళం వేసిన విషయం విధితమే. కాగా సదరు పాఠశాలను జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నేతలు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కాంట్రాక్టర్ బిల్లుల సమస్య తదితర అంశాలపై గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చర్చించారు. సమస్య పరిష్కారం కోసం డీపీఓ, ఉన్నతాధికారులను సంప్రదించి కాంట్రాక్టర్ బిల్లును వెంటనే మంజూరు అయ్యేలా చూస్తామన్నారు. బంగారు తెలంగాణలో ఏ పనులు చేసినా.. కాంట్రాక్టర్ల బతుకులు దీనాస్థితిలో ఉంటున్నాయన్నారు. చేసిన పనులకు సకాలంలో బిల్లులు రాక వారు గోస పడుతున్నా రన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాలలో మధ్యాహ్న భోజనం తీరు నాణ్యతమైన ఆహారం తదితర అంశాలపై పరిశీలించారు. వైస్ ఎంపీపీ గంగు రమేష్ కానుకుంట సర్పంచ్ బేకు నీలమ్మ, దోవడుగు ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్, సోలక్‌పల్లి సర్పంచి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు నర్సింగరావు,ప్రతాపరెడ్డి, మైపాల్, సుధాకర్, అంజత్ ఖాన్, రవీందర్ గౌడ్, నర్సింహారెడ్డి, యాదగిరి, నాయకులు పాల్గొన్నారు. కాగా పాఠశాల తరగతులకు తాళం వేసిన అంశంపై సంబంధిత అధికారులు కూడా పాఠశాలను సందర్శించి సమస్యపై ఆరా తీశారు.

కేజేఆర్ ఆధ్వర్యంలో ప్రజాగోస-బీజేపీ భరోసా



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డ్ వినాయక నగర్ కాలనిలో బీజేపీ రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు బీజేపీ నాయకులు, శక్తి కేంద్ర ఇంచార్జి కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రజాగోస-బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా బొల్లారం శక్తి కేంద్ర స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర మాజీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి, శక్తి కేంద్ర కో-ఆర్డినేటర్ సి.గోదావరి అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు అంజిరెడ్డి, అదెల్లి రవీందర్, బొల్లారం ఇంచార్జి సహదేవ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. అనంతరం గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ.. గత ఎనిమిదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలు తీర్చలేదన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతం పారిశ్రామిక వాడగా ఎంతో అభివృద్ధి చెందిందని, కాని ఇక్కడ రోడ్లు చూస్తే మాత్రం సరిగా లేవన్నారు. అనేక రాష్ట్రాల జనాభా ఇక్కడ నివసిస్తున్నారని, తెలంగాణ వస్తే అందరికి ఇళ్ళు ఇస్తా అని చెప్పి మోసం చేసారన్నారు. అదే విధంగా బిజెపి అధికారం వస్తే ప్రజలందరికీ ప్రధాన మంత్రి ఆవాసా యోజన కింద ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సాయం చేస్తామన్నారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం అందిస్తామన్నారు. అనంతరం ఆనంద్ క్రిష్ణ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలే పరిష్కారంగా తాను ఎలాప్పుడు ప్రజలకు అండగా ఉంటానన్నారు. కౌన్సిలర్లు టీ. సాయికిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బూత్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, దిలీప్, రామారావు, కుమార్, దిలీప్, ప్రదీప్,జిల్లా మహిళా కార్యవర్గ నాయకురాలు టీ.మేఘన రెడ్డి, కే.సరస్వతి, మహిళా మోర్చా అధ్యక్షురాలు డి.స్రవంతి రెడ్డి, సీనియర్ నాయకులు టీ. రవీందర్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, ఉదయ్ కిరణ్, లక్ష్మణ్ స్వామి, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరం



నవతెలంగాణ-జహీరాబాద్

నేటి ఆధునిక యుగంలో కంప్యూటర్ పరిజ్ఞానంతో ఏ రంగంలోనైనా రాణించవచ్చని డాక్టర్ శివ బాబు అన్నారు. బుధవారం రాత్రి శ్రామిక్ విజ్ఞాన కేంద్రంలో నాలుగో బ్యాచ్ కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రామిక్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి డాక్టర్.శివబాబు మాట్లాడుతూ.. కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం పెరిగిపోయిందని, కంప్యూటర్‌తో అనేక రకాల ఉపయోగాలు ఉన్నాయని, అది నేర్చుకుని పరిజ్ఞానం తీసుకున్న విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఉపాధి అవకాశాలు దొరికే అవకాశం ఉంటుందన్నారు. శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థులు ఉపయోగిం చుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. డబ్బులు చెల్లించి కమర్షియల్ సెంటర్లలో చెప్పించుకునే పరిస్థితి లేని విద్యార్థులకు ఈ సెంటర్ ఉపయోగపడుతుం దన్నారు. కంప్యూటర్ నేర్చుకోవడం ద్వారా అనేక రకాల ఉపాధి అవకాశాలకు, చదువులకు ఉపయోగపడుతుందని, కంప్యూటర్ విద్యను నేర్చుకున్నట్టే కాకుండా తమ ఉపాధికి, పరిజ్ఞానం మరింత పెంచుకునేందుకు ఉపయోగించాలన్నారు. నిరంతరం కంప్యూటర్‌ను వాడటం అలవాటుగా మార్చుకోవాలని అన్నారు. శ్రామిక్ విజ్ఞాన కేంద్రం కోశాధికారి ఎస్.మహిపాల్, టీచర్ ప్రతాప్ కుమార్, నిర్వాణ కమిటీ సభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని మెథడిస్ట్ సెంట్రల్ చర్చి ఆవరణలో గురువారం రెవ జిబి గార్డెన్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూఫ్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఈ వైద్య ఆరోగ్య శిబిరంలో 356 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరానికి వచ్చిన రోగులకు కంటి, దంత పరీక్షలతో పాటు రక్త పరీక్షలు, ఈసీజీ పరీక్షలు కూడా నిర్వహించారు. వీటితో పాటు బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న రోగులకు ఉచితంగా మందులు, కంటి అద్దాలు పంపిణీ చేశారు. పేద ప్రజల కోసం జీబి గార్డెన్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం పట్ల పలువురు ట్రస్టు సభ్యులను అభినందించారు. రెవ.జిబి గార్డెన్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవదానం, కార్యదర్శి దేవదర్శన్, కోశాధికారి సామెల్, సెంట్రల్ చర్చి అధ్యక్షులు కోశాధికారి వినయ్‌కుమార్, సభ్యులు రతన్ రాజ్ సంపత్ మోజస్ ఇజ్రాయిల్, సుందర్‌రాజ్, రాజారావు డాక్టర్ కేనడి పాల్గొన్నారు.



ఘనంగా దత్తాత్రేయ ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలు

నవతెలంగాణ- సదాశివపేట

పట్టణంలోని దత్తాత్రేయ ఆలయ మూడో వార్షికోత్సవ ఉత్సవాలను ఆలయ కమిటీ పెద్దలు చిదానందం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. 8గంటలకు సామూహిక కళాశాల ఊరేగింపు నిర్వహించారు. 10 గంటలకు గీతా పారాయణం అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం ఏడు గంటలకు స్వామివారి ఉత్సవ విగ్రహంతో పల్లకి సేవ డప్పు వాయిద్యాలు భజన కార్యక్రమం ద్వారా పురవీధుల మీదగా దత్తాత్రేయుని నామస్మరణ చేసుకుంటూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం భజన భక్తబృందాలచే తెల్లవారులు భజన కార్యక్రమం ద్వారా వార్షికోత్సవ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరిపారు. కాగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఓదెల మాణిక్‌రావు ఈ ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడుతూ.. దత్తాత్రేయుని కృపతో ప్రజలు సల్లంగా ఉండాలన్నారు. ధార్మిక కార్యక్రమాల్లో గౌరవాధ్యక్షులు లక్ష్మయ్య, ప్రభు వాదోని చంద్రశేఖర్, విజయ్ కుమార్, మనోహర్ శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి, స్వామి, తదితర భక్త బృందం పాల్గొన్నారు.



యువకుడి పెళ్లికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రానికి చెందిన పేదింటి యువకుడు దర్జ వినోద్ పెండ్లికి బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి గురువారం రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో దోమడుగు రమేష్.పల్నాటి శ్రీనివాస్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

దరహాసం

మొన్న నిన్ను చుట్టుకున్న కష్టాలు
నేడు నీకు అడ్డుపడకుండా చూసుకో..
నిన్న నువ్వు కార్చిన కన్నీళ్లు
నేటి నీ పయనం ఆపకుండా చూసుకో..
శ్రమలు తాత్కాలికమే ప్రతి మనిషికి..
దరహాసాన్ని పెదవుల నుండి
జారిపోకుండా చూసుకో..
ఆశలు నెరవేరలేవని
ఆవేశం దరిచేరకుండా చూసుకో..
ఆసరా దొరకలేదని
అంతరంగాన్ని దండించకుండా చూసుకో..
కాలానికి గాయాలు మాన్పే శక్తి ఉంటుంది
నీ మనసులో సందేహాలు రాకుండా
చూసుకో...



- డా.శంకర్ బాబు,
జోగుపేట ప్రభుత్వ
ఆసుపత్రి

నవతెలంగాణ-జోగిపేట

రైతు బీమా రైతు కుటుంబానికి ఆసరా



నవతెలంగాణ-మద్దూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకువచ్చిన రైతు బీమా పథకం మృతిచెందిన రైతు కుటుంబానికి ఆసరాగా నిలుస్తుందని సర్పంచ్ రవీందర్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా మండలంలోని ధర్మారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రైతు గుడిసె చంద్రయ్యకు సంబంధించిన రైతు బీమా పథకంలో నామిని వివరాలను వ్యవసాయ శాఖ అధికారి రాకేష్‌తో కలిసి సేకరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ రైతు బీమా పథకం లో భీమ పొందిన రైతు అకాల మరణం పొందుతే ఆ రైతు కుటుంబానికి రైతు బీమా పథకం ఒక ఆసరాగా నిలుస్తుందని ఆయన తెలిపారు రైతు మృతి చెందిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు నామిని వివరాలు సేకరించి వారం రోజుల్లోనే రైతు నామిని అకౌంట్లో 5 లక్షల రూపాయలను ప్రభుత్వం జమ చేస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రైతుబంధు కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి పంచాయతీ కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు

డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్‌ను వెంటనే విడుదల చేయాలి



- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

నవతెలంగాణ-గజ్వేల్

ఆత్మహత్య యత్నం చేసుకున్న పీజీ వైద్య విద్యార్థిని విషయమై డాక్టర్ ప్రీతి కాకతీయ మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ ,సిబ్బందిని ప్రశ్నించినందుకు డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్, దళిత, గిరిజన నాయకుల అక్రమంగా అరెస్టు చేయాడాన్ని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి తీవ్రంగా ఖండించారు. గురువారం ఆయన మాట్లాడుతూ వరంగల్ కేయూ మెడికల్ కళాశాలకు చెందిన పిజి గిరిజన విద్యార్థిని డాక్టర్ ప్రీతిని సీనియర్‌లు వేధింపులకు పాల్పడ్డారన్నారు. ప్రీతి ఆత్మహత్య చేసుకోవాల్సిన దుస్థితికి నెట్టబడిందన్నారు. ప్రీతి సంఘటనపై న్యాయ విచారణ జరిపించి, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిమ్స్‌లో ప్రాణాప్రాయ స్థితిలో చికిత్స పొందుతున్న ప్రీతి హెల్త్ బులెటిన్‌ను విడుదల చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ విషయంపై ప్రశ్నించినందుకు రాజేందర్‌తోపాటు దళిత సంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. దళిత సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఆడపడుచు వివాహానికి చేయూత



నవతెలంగాణ-సిద్దిపేట

ఆడపడుచు వివాహానికి చేయూత అందించడం సంతోషంగా ఉందని కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం అన్నారు. పట్టణంలోని ముర్షద్ గడ్డ 28 వ వార్డులో గల పేద కుటుంబానికి చెందిన వెన్నల వివాహంకు తన తల్లి ధర్మవరం శకుంతల జ్ఞాపకార్ధముగా పుస్తె మట్టెలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ మల్లికార్జున్, కరుణాకర్, స్వప్న పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో

పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చెందిన భావన వివాహ సందర్భంగా పోశెట్టి శ్రీనివాస్-లక్ష్మీ సహకారంతో పుస్తె మట్టెలు, చీర, 25 కిలోల బియ్యం అందించినట్లు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్ల పద్మ-వెంకటేశం వివాహ వార్షికోత్సవ సందర్భంగా, వారి సహకారంతో అభయ జ్యోతి మానసిక వికలాంగుల విద్యాలయంలో విద్యార్థులకు భోజనం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, ఆరవపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, పీఆర్వో అయిత శంకర్, మాంకాల సంతోష్ పాల్గొన్నారు.

ధర్మారంలో కంటి అద్దాల పంపిణీ



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని ధర్మారం గ్రామంలో లబ్ధిదారులకు సర్పంచ్ రవీందర్ రెడ్డి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ధర్మారం గ్రామంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో దూరం చూపు ఉన్న వారి పేర్లు రాసుకొని అద్దాలను తెప్పించి ఇచ్చినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జ్యోతి పంచాయతీ కార్యదర్శి అశోక్ వైద్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగులో అద్దాల పంపిణీ







నవతెలంగాణ-ములుగు

మండలంలోని బహిలంపూర్, తానేగారిపల్లి తాండ గ్రామాలలో నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమంలో కంటి అద్దాలను అందజేశారు. బహిలంపూర్ తానేగారిపల్లి తాండ గ్రామాలలో మొత్తం 126 మందికి పరీక్షలు చేయగా 106 మందికి రీడింగ్ గ్లాసులను 141 మందికి డాక్టర్ రాసిన కంటి అద్దాలను అందజేశారు 200 మందిని ఆపరేషన్ నిమిత్తం రెఫర్‌చేశారు. సర్పంచ్ నేర్లపల్లి స్వాతి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంలో వైద్య సిబ్బంది సేవలు అభినందనీయం. వారు కుటుంబాలను సైతం వదిలి నెలల తరబడి వివిధ గ్రామాలు తిరుగుతూ ప్రజలకు సేవ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అలేఖ్య, కంటిచూపుని పరిశోధించు నిపుణులు కళ్యాణి, డీఈవో దైవదానం, ఏఎన్ఎంలు మీనా రమాదేవి, ప్రమీల, ఆశాలు, ముక్కెర ప్రవీణ మంగ రేణుక అనిత అంజలి లలిత భారతి ధనలక్ష్మి అశ్విని లలిత తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6 వార్డులో వెంకటసాయి ఐటీఐ కాలేజీ వద్ద ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్.రాజమౌళి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కంటి సమస్యలు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కమిషనర్ బాలకృష్ణ, గులాం అజీజ్, అయిత సత్యనారాయణ, వార్డ్ ప్రజలు మెప్మా సిబ్బంది, ఆశ వర్కర్ల, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

.నవతెలంగాణ-కొండపాక

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రాగల సుగుణ అన్నారు. కొండపాక మండలం దమ్మకపల్లి గ్రామంలో గురువారం కార్యక్రమాన్ని సర్పంచ్ మల్లేశంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలన్నారు. కొండపాక పీహెచ్‌సి పరిధిలో ఇప్పటికే 4600 మందికి పరీక్షలు జరిపామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాల సంరక్షణ కోసం ముందస్తు చర్యలు



నవతెలంగాణ కొండపాక

మూగజీవాలకు ఎలాంటి వ్యాధులు సోకకుండా వాటిని రక్షించడం కోసం ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందని కొండపాక మండలం దుద్దెడ సర్పంచ్ ఆరేపల్లి మహదేవ్ గౌడ్ అన్నారు. పశుసంవర్ధక శాఖ డాక్టర్ నిఖిల ఆధ్వర్యంలో గురువారం దుద్దడలో గొర్రెలకు నట్టల నివారణ మందులను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బాలాజీ, బీఆర్ఎస్ అధ్యక్షుడు నూనె కుమార్, నాగరాజు పశుసంవర్ధక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే సిరిసిన గండ్ల గ్రామంలో గొర్రెలకు నట్టల నివారణ కార్యక్రమంలో సర్పంచ్ గూడెపు లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ రమేష్, పశుసంవర్ధక శాఖ డాక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

వల్లంపట్లలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని వల్లంపట్ల గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా మంజూరైన రూ.15 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల పనులను గ్రామ సర్పంచ్ ఆలేటి రజిత యాదగిరి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామపంచాయతీకి రూ.15 లక్షల సీసీ రోడ్లకు నిధులు మంజూరైనట్లు ఆమె తెలిపారు ప్రజల అవసరాల నిమిత్తం నాలుగో వార్డులో ఐదో వార్డులో ఏడో వార్డులో సీసీ రోడ్లు నిర్మాణం చేస్తున్నట్లు ఆమె తెలిపారు గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా రాబోవు కాలంలో మరిన్ని నిధులు మంజూరు చేయించి ప్రజాప్రతినిధుల ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి పాటుపడతానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మహేందర్, ఉపసర్పంచ్ కర్నే మనోహర్, వార్డు సభ్యులు వేల్పుల యాదగిరి, బీ.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మలపల్లి సాయిలు, గ్రామస్తులు ఆలేటి ఆంజనేయులు, చెట్కూరి యుగంధర్ వేల్పుల పవన్, నారదాసు సత్తయ్య, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-రాయపోల్

అనాజీ పూర్ మాజీ సర్పంచ్ కొత్త వెంకమ్మ భర్త, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త దుర్గా రెడ్డి తండ్రి కొత్త సంజీవ రెడ్డి బుధవారం మరణించారు. విషయం తెలుసుకోని గురువారం రాయపోల్ జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిజేశారు. అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, ఆత్మకమిటి డైరెక్టర్ జగపతి రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు జాఫర్, మండల పార్టీ ఉపాధ్యాక్షులు వెంకట్ గౌడ్, మాజీ సర్పంచ్ రామచంద్రం గౌడ్, నాయకులు రామచంద్రం, స్వామి, రాములు, యాదగిరి, శ్రీధర్, రాజయ్య, బెస్త వెంకటి, నారాయణ, భూమయ్య, స్వామి, భార్గవ్, గురు ప్రసాద్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

మర్మములలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని మర్మముల గ్రామంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని మద్దూరు వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పేద ప్రజల కోసం కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని చేపట్టారని ఆమె తెలిపారు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు న ద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఎంపిఓ కాజా మొయినుద్దీన్, కో ఆప్షన్ నెంబర్ ఎండి జిలాని, నాయకులు నర్సిరెడ్డి, వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

ఋతుప్రేమ కవితల పోటీల్లో మిట్టపల్లి పరశురాములుకు ప్రథమ బహుమతి



నవతెలంగాణ-సిద్దిపేట

ఋతుప్రేమ కవితలపోటీల్లో పట్టణానికి చెందిన కవి మిట్టపల్లి పరశురాములుకు ప్రథమ బహుమతి రాగా మంత్రి హరీశ్ రావు విపంచి కళానిలయంలో అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కవి మాట్లాడుతూ తాను రాసిన కవితకు ప్రథమ బహుమతి రావడం సంతోషంగా ఉందని, మంత్రి నగదు, మెమొంటో, శాలువాతో ఘనంగా సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. సిద్దిపేట కవులు, రచయితలు, సాహితి మిత్రులు ఎన్నవెళ్ళి రాజమౌళి, ఐతా చంద్రయ్య, ఉండ్రాళ్ళ రాజేశం, పెందోట వెంకటేశ్వర్లు, మాడుగుల మురళీధర్ శర్మ, జంగిటి శాంతాకుమారి, సంగీతం నరసింహారావు, డాక్టర్ బి సుధాకర్, గంగాపురం శ్రీనివాస్, శ్రీ వేముల శ్రీ చరణ్ సాయి దాస్, లక్ష్మయ్య, యాడవరం చంద్రకాంత్‌లు అభినందనలు తెలిపారు.

పేదింటి యువతికి పుస్తె మట్టెల పంపిణీ



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూర్ గ్రామానికి చెందిన ఇలిటం అనిత, బాబులు మృతి చెందడంతో తల్లిదండ్రులు లేని పేద యువతి ఇలిటం ప్రియ పెళ్లికి సామాజిక సేవాకర్త మారెళ్ళ భాస్కర్ రెడ్డి పుస్తె మట్టెలను గురువారం పెళ్లికూతురుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయిన ప్రియ పెళ్లికి తన వంతు సహాయంగా పుస్తె మట్టెలను అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లద్నూర్ ధర్మారం గ్రామాల సర్పంచులు జీడి కంటి సుదర్శన్, ఉట్ల రవీందర్ రెడ్డి, రేబర్తి పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, ఉప సర్పంచ్ బెడద కుమారస్వామి, మాజీ సర్పంచ్ జీడికంటి సురేష్, నాయకులు దాసరి పద్మా రెడ్డి, దండు సోమయ్య, పాకాల ఇసాక్, నీరటి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదేశానుసారం పుస్తె మట్టెలు అందజేత

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన వధువు కుటుంబీకులు



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామానికి చెందిన పిడుగు లావణ్య కుమార్తెకు వివాహం నిశ్చయమైంది. ఐతే వారిది నిరుపేద కుటుంబం కావడంతో ఈ విషయాన్ని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావుకి పెళ్లి కూతురు కుటుంబ సభ్యులు తెలిపి సహాయం చేయాల్సిందిగా కోరారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం గురువారం పెళ్లి కూతురు లావణ్యకు స్థానిక బీజేపీ నాయకులు పుస్తె మట్టేలు అందజేశారు. తమ కూతురు వివాహానికి అడగగానే సహాయం చేసిన దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావుకు లావణ్య కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీజేపీ నాయకులు నరేందర్, వెంకటేష్, స్వామి, కమల్,గోపాల్, కుమార్, గిరీష్, ఎల్లం, సురేష్ తదితరులు పాల్గొన్నారు

నూతన వధూవరులను ఆశీర్వదించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

మండలంలోని కాన్గల్ గ్రామానికి చెందిన సోమగారి హనుమంత్ రెడ్డి సోదరి వివాహానికి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, ఫిషర్ మెన్ రాష్ట్ర కార్యదర్శి రేపాక తిరుపతి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

బిల్డింగ్‌పై నుంచి కింద పడిన ఘటనలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన నాగని చిన్న మల్లయ్య గ్రామంలోని భవన నిర్మాణానికి కూలి పని నిమిత్తం వెళ్ళాడు. ఈ క్రమంలో పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు బిల్డింగ్‌పై నుంచి బుధవారం మధ్యాహ్నం కింద పడిపోయాడు. దీంతో తీవ్ర గాయాలు కావడంతో సిద్దిపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. అనంతరం పోస్టుమార్టం నిర్వహించి అంతక్రియలు చేశారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు కుమార్తె ఉన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

2వ రోజు 157 మందికి కంటి వెలుగు పరీక్షలు

నవతెలంగాణ-తొగుట

కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 157 మందికి కంటి పరీక్షలు చేశామని వైద్య అధికారి రాధ కిష న్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో 2వ రోజు కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 157 మందికి కంటి పరీక్షలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నా రు.

ఇంటి పన్నులను తగ్గించాలని మున్సిపల్ తీర్మానం

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నులను 0.25 నుంచి 125 వరకు తగ్గించాలని గురువారం పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ పాలక వర్గ సమావేశంలో తీర్మానం చేశారు. మున్సిపల్ పాలక వర్గ సర్వసభ్య సమావేశం చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి అధ్యక్షతన నిర్వహించారు. ఇంటి పన్నుల తగ్గింపుతోపాటు వేసవికాలంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. తాగునీటి కొరత లేకుండా చేయడం, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు సమావేశంలో తీర్మానం చేశారు. పట్టణంలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డికి మున్సిపల్ లో చేసిన తీర్మాన కాపీని అందజేశారు. సమావేశంలో కమిషనర్ జి.రాజేంద్ర కుమార్, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు చెవిటి లింగం, మంగోలు చంటి, ఆడెపు నరేందర్, యాట కనకమ్మ, జుబేదా ఖాతూన్, ఉడుముల ఇన్నమ్మ తుమ్మల పల్లి లీల, ముస్త్యాల తార,



పచ్చిమడ్ల సతీష్ గౌడ్, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

పాడి పశువుల సంరక్షణకు ప్రభుత్వం కృషి

జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజారెడ్డి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పాడి పశువులు, గొర్రెలు మేకల సంరక్షణ కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, ఎంపీపీ లకావత్ మానస సుభాష్ అన్నారు. గురువారం హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి గ్రామంలో పాడి పశువులకు, గోర్లకు నట్టల మందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గ్రామంలో పాడి పశువులు, గొర్రెలు మేకలకు ఇలాంటి వ్యాధులు సోకకుండా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీంతోపాటు నట్టల మందుల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఇలాంటి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలవేణి లత సంపత్, ఎంపీపీ లకావత్ మానస సుభాష్,



వైద్యాధికారులు వెంకటరెడ్డి, విజయ భార్గవ్, బంక యాదగిరి, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద వధువుకు పుస్తె మట్టెల పంపిణీ



నవతెలంగాణ-చేగుంట

చందాయిపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం అయిన డప్పురాదా కూతురు ఎలిజిబెత్ వివాహానికి సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్‌లు గురువారం పెళ్లి మండపంలో వధువుకు పుస్తె మట్టెలు నేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిస్ స్కూల్ చైర్మన్ డప్పుకుమార్, తదితరులు పాల్గొన్నారు.



నవ తెలంగాణ నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని చిన్న గొట్టిముక్కల గ్రామానికి చెందిన మన్నే కృష్ణ కూతురు వివాహానికి గురువారం జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన వంతు సాయంగా రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు. నజీర్, పాపయ్య, సయ్యద్, కాజా, రవి, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన మంగళి అనసూ య (57) ఇటీవల మృతి చెందారు. గురువారం మర్కుక్ ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్‌లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. వారి వెంట కోత్వాల్ రాజు, లక్ష్మణ్, తదితరులున్నారు. మండల పరిధిలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన పంబాల లక్ష్మి(67) అనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శిం చి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో ఇటీవల మరణించిన బిట్లరాజు కుటుంబ సభ్యులను స్థానిక సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజులు గురువారం పరామర్శించారు. అనంతరం మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం, ఆర్థిక సహాయం నేరుగా అందజేశారు.

నస్కల్‌లో ప్రజా గోష బీజేపీ భరోసా

నవతెలంగాణ-నిజాంపేట : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గురువారం శక్తి కేంద్రం ఆధ్వర్యంలో ప్రజా గోస బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి మండల అధ్యక్షులు చంద్రశేఖర్, మండల ఇంచార్జి నవాత్ రాజేంద్రప్రసాద్‌లు హాజరయ్యా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ స్వలాభం కోసం కొన్ని కేంద్ర పథకాలను అడ్డుకొని ప్రజలను ఇబ్బంది పెడుతున్నారన్నా రు. నిజాంపేట మండలం ఏర్పడి ఐదు సంవత్సరాలు కావస్తున్నా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. రానున్న రోజుల్లో బీజేపీ విజయానికి కార్యకర్తలమందరం మమేకమై సైనికుల్లా పోరాడుతామన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయ డంకా మోగిస్తామన్నా రు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యద`ర్శి నరేష్, మురళి, గ్రామస్తులు పాల్గొన్నారు.



గుంతలో పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

నవతెలంగాణ-నంగునూరు



సిద్దిపేట-హన్మకొండ రహదారిపై కల్వర్టు నిర్మాణం కోసం తీసిన గోతిలో పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు రాజగోపాల్ పేట ఎస్సై మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మిట్టపల్లి గ్రామానికి చెందిన పొన్నాల మల్లేశం ఈ నెల 20న నంగునూరు మండలం పాలమాకుల గ్రామ శివారులో పెద్దమ్మ గుడి వద్ద తీసిన గోతిలో బైక్ తో సహా పడి పోయాడు. ఏజీ కన్స్ట్రక్షన్స్ వారు ఏలాంటి ఇండికేషన్స్, ఏలాంటి సిగ్నల్ లేకుండా, నిర్లక్ష్యంగా గుంత తీయడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. 108లో మల్లేశం ను సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికీ తరలించారు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం మరణించినాడని ఎస్సై వివరించారు.

కల్వర్టు గుంతలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-నంగునూరు



కల్వర్టు కోసం తీసిన గోతిలో పడి వ్యక్తి మృతి చెందినట్లు రాజగోపాల్ పేట ఎస్సై మహిపాల్ రెడ్డి తెలిపారు. కోహెడ మండలం గుండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మద్దెల లక్ష్మణ్(44) బుధవారం రాత్రి సిద్దిపేట నుంచి తన బైక్‌పై గుండారెడ్డిపల్లి వెళ్తుండగా పాలమాకుల శివారులో రోడ్డుమీద ఏజీ కన్స్ట్రక్షన్స్ వారు కల్వర్టు కోసం తీసిన గుంత గుంతలో పడిపోయాడు. తలకు, ముక్కుకు బలమైన రక్త గాయం కావడంతో అంబులెన్స్ లో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అదే రోజు రాత్రి మృతి చెందాడు. మృతుని భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దుకాణా సముదాయాలకు టెండర్

నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట మోడ్రన్ బస్టాండ్, ఎక్స్ ప్రెస్ బస్టాండ్, చేర్యాల బస్టాండ్, చిన్నకోడూరు బస్టాండ్, దుబ్బాక బస్టాండ్ లలో ఖాళీగా ఉన్న దుకాణ సముదాయములకు టెండర్ ద్వారా అద్దెకు ఇస్తామని డిపో మేనేజర్ వై.సుఖేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 23 నుంచి మార్చి 8వ తేదీ వరకు సిద్దిపేట డిపో మేనేజరు ఆఫీసులో దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయన్నారు. మార్చి 9న ఉదయం 10 గంటల నుంచి సంగారెడ్డిలో జరిగే టెండర్‌లో పాల్గొనాలని, ఈ అవకాశాన్ని వ్యాపారస్తులు వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9885107013 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

నేటినుంచి శాహెదుల్లా దర్గా ఉర్సు

నవతెలంగాణ-టేక్మాల్



ఫీర్ షాహ్ మహమ్మద్ మారుఫ్ హజ్రత్ శాహెదల్లా ఖాద్రీ ఉర్సు ఈ నెల 24, 25, 26వ తేదీలలో టేక్మాల్ దర్గా ఆశ్రమంలో నిర్వహించనున్నారు. 24న టేక్మాల్ పట్టణంలోని క్రింది వాడ (గల్లీ) నుంచి గ్రంథం ఊరేగింపు, 25న హమ్ దావత్, ఖవ్వాలి, నాతే మైఫీల్, ధార్మిక, ప్రవచనాలు, నాతే మూశాయిరా, 26న వితరణ కార్యక్రమం ఉంటుందని ఖాద్రి తెలిపారు.

వాహనదారులు హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపొద్దు

నవ తెలంగాణ-మిరు దొడ్డి



వాహనదారులు హెల్మెట్ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపవద్దని ఎస్సై గంగరాజు అన్నారు. గురువారం అక్బర్ పేట బొంపల్లి మండలం మండలంలో వాహనాల తనిఖీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ తో పాటు వాహనానికి సంబంధించిన పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పు అన్నారు. రోడ్డు భద్రత నిబంధనను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది హరికృష్ణ ,భాస్కర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పెరటి కోళ్ళ పంపిణీ

నవ తెలంగాణ కొమురవెల్లి



మండలంలోని మర్రి ముచ్చాల లో రైతులకు పెరటి కోళ్ల పంపిణీ చేశారు. గురువారం ఎంపీపీ తలారి కీర్తన ఆధ్వర్యంలో 12 యూనిట్లను పంపిణీ చేశారు ఒక్కో యూనిట్ కి 25 కోళ్ళు ఉంటాయని తెలిపారు. పెరటి కోళ్ల పెంపకం తో రైతులకు ఆర్థిక భరోసా చేకురుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారి విజయ సారథి, సిబ్బంది మనోహర్, విజయ, తదితరులు పాల్గొన్నారు.

మెదక్ పట్టణ పోలీసులపై 302 కేసు నమోదు చేయాలి

సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా

నవ తెలంగాణ-మెదక్ టౌన్



చట్టవిరుద్ధంగా మెదక్ పట్టణ పోలీసులు పోలీస్‌స్టేషన్‌లో నాలుగు రోజులు విచారణ పేరుతో నిర్బంధించి, థర్డ్ డిగ్రీ ప్రయోగించి, చిత్రహింసలు పెట్టడంతో మృతి చెందిన ఖదీర్ ఖాన్ కేసులో మెదక్ పట్టణ పోలీసులపై ఐపిసి సెక్షన్ 302 కేసు నమోదు చేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి నరసింహులు డిమాండ్ చేశారు. సీపీఐ మెదక్ జిల్లా కార్యదర్శి ఖాలిక్‌తో కలిసి వారు గురువారం మెదక్ పట్టణంలో బాధిత ఖదీర్ ఖాన్ నివాసానికి చేరుకొని, వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. అనంతరం ఖదీర్‌ఖాన్ కుటుంబం గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఖదీర్‌ఖాన్‌కు, ఆయన కుటుంబానికి ఏ నేర చరిత్ర లేదన్నారు. ఆయన నిరుపేద, పండ్లు అమ్ముకునే చిరు వ్యాపారి అని, చాలా అమాయకుడని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా సయ్యద్ అజీజ్ పాషా, ఈటి. నరసింహులు మాట్లాడుతూ చైన్ స్నాచింగ్ అనుమానంతో మెదక్ పట్టణానికి చెందిన ఖదీర్‌ఖాన్‌ను పోలీసులు పట్టుకెళ్లి ఇంటరాగేషన్ పేరుతో కొట్టడంతో తీవ్ర గాయాలపాలైన గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. ఖదీర్‌ఖాన్ మృతి సంఘటనకు సంబంధించి మెదక్ పట్టణ ఇన్‌స్పెక్టర్ మధు, ఎస్ఐ రాజశేఖర్, ఇద్దరు కానిస్టేబుళ్లు పవన్, ప్రశాంత్‌లను సస్పెండ్ చేసినట్టు ఐజి ఉత్తర్వులు జారీ చేయడం.. వారిని రక్షించినట్లేనని అన్నారు. విచారణ పేరుతో పోలీసులు చిత్రహింసలు పెట్టడంతో నిందితులు మృతి చెందితే... దీనికి బాధ్యులపై సెక్షన్ ఐపిసి 302 కేసును నమోదు చేసి వారిని జైలుకు పంపాలని కోరారు. దళిత మహిళ మరియమ్మ నుంచి ఖదీర్‌ఖాన్ వరకు పోలీస్‌స్టేషన్‌లలో జరుగుతున్న లాక్ అప్ డెత్‌లను చూసి తెలంగాణ పోలీసులపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోందని తెలిపారు. ఇలాంటి కేసులు పునరావృత్తం కాకుండా చూడాలన్నారు. ఖదీర్‌ఖాన్ కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం, ప్రభుత్వ ఉద్యోగం, డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అయన పిల్లల చదువుల ఖర్చులు ప్రభుత్వమే భరించాలని కోరారు. మెదక్ జిల్లా సిపిఐ నేతలు సంజీవ్ రెడ్డి, దుర్గయ్య, శంకర్ పాల్గొన్నారు.

విద్యార్థులతో పనులు చేయించిన హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి

నవ తెలంగాణ-నర్సాపూర్





విద్యార్థులతో పనులు చేయించిన ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. గురువారం విద్యార్థులతో పనులు చేయిస్తున్న ప్రధానోపాధ్యాయుడిని ఎస్ఎఫ్ఐ నాయకులు నిలదీశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌కు ఓ సంస్థ నుంచి విద్యార్థులు కూర్చోవడానికి బెంచీలు వచ్చాయని, ప్రధానోపాధ్యాయుడు లాలు విద్యార్థులతో డీసీఎం లోనుంచి బెంచీలను దించే పనులు చేయించారని తెలిపారు. విద్యార్థులతో పనులు చేయించిన ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని, లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు పరిహారం ఇవ్వాలి

నవతెలంగాణ-నంగునూరు



రోడ్డు ప్రమాద కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. గురువారం కోహెడ మండలం గుండారెడ్డి పల్లి గ్రామస్తులు హుస్నాబాద్- సిద్దిపేట రోడ్డు రాస్తారోకో చేపట్టారు. ఎల్కతుర్తి నుండి రామాయంపేట వరకు మంజూరైనా నాలుగు లైన్ల రోడ్డులో ముందుగా కల్వర్టు పనులు చేస్తున్నా కాంట్రాక్టర్లు ఎలాంటి సూచిక బోర్డులు, సూచిక బోర్డులు పెట్టనందునే గత మూడు రోజులలో నంగునూరు మండలం పాలమాకుల శివారు రోడ్డు కల్వర్టు గుంతలో ముగ్గురు పడ్డారు. అందులో ఇద్దరు గురువారం మృతి చెందారు. మృతి చెందినవారిలో ఒక్కరు మిట్టపల్లి గ్రామస్తుడు కాగా మరొకరు కొహెడ మండలం గుండారెడ్డి పల్లికి చెందిన వ్యక్తి. గుండారెడ్డి పల్లి చెందిన లక్ష్మణ్ శవంతో గ్రామ ప్రజలు హుస్నాబాద్- సిద్దిపేట రోడ్డుపై ధర్నాకు దిగారు. రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. సంఘటనా స్థలాన్ని రాజగోపాల్ పేట ఎస్సై మహిపాల్ రెడ్డి సందర్శించారు. ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకువెళ్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ గుత్తేదారుల నిర్లక్ష్యం పనుల మూలంగా మూడు కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మృతుల కుటుంబాలకు రూ.యాభై లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గుంతలో పడి కాలు, చేయి విరిగిన నంగునూరుకు చెందిన బోయిని నరేష్ కుటుంబనికి రూ.ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాగుల కనకయ్య, దాసరి కిషన్,గట్టు కిరణ్ పాల్గొన్నారు.

కేవీపీఎస్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-కొండపాక



కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో రూపొందించిన డైరీని అడిషనల్ డిసిపి మహేందర్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు కల్పించిన హక్కులను క్రోడీకరించి రూపొందించిన డైరీతో అన్ని విషయాలు తెలుసుకునే విధంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కలి బాలకిషన్, పూస మల్లేశం గోరేమియా తదితరులున్నారు..

రిటైర్డ్ విశ్రాంతి ఉద్యోగుల భవనానికి భూమి పూజ





నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలోని రిటైర్డ్ విశ్రాంతి ఉద్యోగుల భవనంలో గురువారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తా ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ తన హయాంలో రిటైర్డ్ విశ్రాంతి ఉద్యోగుల భవనము నిర్మించుటకు సహకారం అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్, వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తున్నారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ప్రజల తరపున ధన్యవాదాలు చెప్పారు. విశ్రాంతి ఉద్యోగుల భవనం మీద మరొక భవనం ఏర్పాటుకు విశ్రాంతి ఉద్యోగుల కమిటీలో నుండి 9 లక్షల రూపాయలలో నుండి 4 లక్షల రూపాయల చెక్కును కాంట్రాక్టర్ జగదీష్ కి అందజేశారు. రిటైర్డ్ విశ్రాంతి ఉద్యోగులు భూమి పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమలో రవీందర్ రెడ్డి, నాగేశ్వర్ రావు, జయరాం రెడ్డి, రాజారామ్, కొండల్ రెడ్డి, మహబూబ్, రిటైర్డ్ ఎంప్లాయిస్, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీ నాయకులకు సన్మానం

గజ్వేల్ పట్టణంలో విశ్రాంతి ఉద్యోగుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్ రెడ్డి, గుంటుక రాజును ఘనంగా సన్మానించారు. గురువారం విశ్రాంతి ఉద్యోగుల భవనానికి భూమి పూజ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగులు జయరాంరెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు సన్మానం ఏర్పాటు చేశారు. భవన నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు చెప్పారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-చేర్యాల



సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సీఐ పి.సత్యనారాయణ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో గురువారం సీఐ విలేకరులతో మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులపై జాగ్రత్తగా ఉండాలన్నారు. అనుమానితులు కనిపించినా, రోజుల తరబడి వాహనాలు వదిలి వెళ్లినా 100కు డయల్ చేయాలని, పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతల పట్ల ఎవరైనా విఘాతం కల్పిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.